بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 7 సంచిక : 30

వార్షిక చందా 600/-రూ॥

28 జులై 2022 క్రీ, శ. 28 జుల్ హజ్ 1443 హి,ఖ. 28 వఫా 1401 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَکَذَّبَ بِہٖ قَوۡمُکَ وَہُوَ الۡحَقُّ ؕ قُلۡ لَّسۡتُ عَلَیۡکُمۡ بِوَکِیۡلٍ

**అనువాదం: నీ జాతి దానిని నిరాకరించెను. వాస్తవమునకు అదే సత్యము. " నేను మీకు పర్యవేక్షకునిగాను" అని నవవు అనుము. (అల్ అన్ఆమ్: 67).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

తన ప్రియమైన దాసుడు తన బలహీనతల వలన, అజ్ఞానం వలన, పొరపాట్ల వలన తనకు నష్టాన్ని చేకూర్చే వాటిని సమకూర్చమని దుఆ చేసినచో ఆయా దుఆలను వెంటనే రద్దు చేస్తాడు. అతడు కోరుకున్న దాని కంటే ఉత్తమమైన దానిని అతనికి అనుగ్రహిస్తాడు. **(హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశములు:-)**

నిష్టాపరతను అవలంభించు వారికే దుఆల ఆమోద యోగ్యపు అనుగ్రహం లభిస్తుంది. కావున నిష్టాపరులు ఎవరు? అనే విషయాన్ని నేను ఇప్పుడు మీకు తెల్పుచున్నాను. దాని కంటే ముందు నేను మరొక సంశయాన్ని దూరం చేయడం తప్పనిసరి అని భావిస్తున్నాను. ఆ సంశయమేమనగా, కొందరు నిష్టాపరులైనా కూడ కొన్ని సార్లు వారి దుఆలు వారి ఆకాంక్ష మేరకు పూర్తికావు. ఇలా ఎందుకు జరుగుతుంది?. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, వారి ఏ దుఆల కూడ వాస్తవానికి రద్దు చేయబడదు. కాని మానవుడు సర్వజ్ఞానుడు కాదు. పైగా ఆ దుఆ ఆమోదించబడినచో అతని విషయంలో అవి ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయో కూడ అతనికి తెలియదు. అందుకే అల్లాహ్ తాలా ఎంతో కరుణా దృక్పథంతో, దయా గుణంతో ఆ దుఆను తన దాసుని కొరకు అతనికి ఉపయోగపడే విధముగా, ప్రయోజనం చేకూర్చు విధానంలోకి మార్చుతాడు. ఏ విధముగానైతే ఒక తెలివి తక్కువ బాలుడు పామును ఒక అందమైన మరియు సున్నితమైన ఆట వస్తువుగా భావించి లేదా మంటల వెలుగుకు ముగ్ధుడై వాటిని తనకు ఇవ్వమని ఏడుస్తూ తన తల్లిని అడిగినచో ఎంత మూర్ఖత్వపు తల్లి అయినా వాటిని ఆ బాలుడికి ఇస్తుందా?. తన బాలుడికి పామును పట్టి ఇచ్చుటకు, లేదా తన బాలుడి ఆకాంక్షయని అతని చేతికి నిప్పురవ్వలను ఇచ్చుటకు ఇష్టపడునా?. అలా ఎన్నడు ఇష్టపడదు. ఎందుకనగా అవి అతని జీవితానికి ప్రమాదకరమని ఆ తల్లికి తెలుసుగనుక. అందుకే సర్వజ్ఞానుడు, సకల లోకాల అంతర్యాలు తెలిసివాడు, కరుణామయుడు తల్లి కంటే ఎక్కువ ప్రేమించువాడు, తల్లి హృదయంలో తన పిల్లల కోసం ప్రేమాను రాగాలను పుట్టించినవాడు, తన ప్రియమైన దాసుడు తన బలహీనతల వలన, అజ్ఞానం వలన, పొరపాట్ల వలన తనకు నష్టాన్ని చేకూర్చే వాటిని సమకూర్చమని దుఆ చేసినచో ఆయా దుఆలను వెంటనే ఆమోదించుటకు అల్లాహ్ ఎలా సిద్ధపడును?. సిద్ధపడడు. పైగా వాటిని రద్దు చేస్తాడు. అతడు కోరుకున్న దాని కంటే ఉత్తమమైన దానిని అతనికి అనుగ్రహిస్తాడు. అప్పుడు ఆ దాసుడు ఈ అనుగ్రహం నేను చేసిన ఫలాన దుఆల ఫలితము అని అర్థం చేసుకుంటాడు. తద్వార తన తప్పును కూడ తెలుసుకుంటాడు. మొత్తానికి నిష్టాపరుల కొన్ని దుఆలు కూడ ఆమోదించబడవు అని చెప్పుకోవడం సరాసరి తప్పు. వారి దుఆలన్నియు ఆమోదించ బడుతాయి. అం ఒకవేళ వారు తమ బలహీనతల వలన, తన మూర్ఖత్వం వలన తనకు ఉత్తమ ప్రతిఫలమును చేకూర్చని ఏదేని దుఆను కోరుకున్నచో అల్లాహ్ తాలా వారికి ఆ దుఆలకు బదులుగా వారు కోరుకున్న దాని కంటే గొప్పవాటిని వారికి అనుగ్రహిస్తాడు.

మార్గదర్శనం చేయు పనిని నేనే స్వయముగా చేస్తాను అని పలుకు మానవుడు అసత్యం పలుకును.దైవవాణి లేకుండా సఫలీకృత జీవితం అసాధ్యం. చివరికి జంతువులు కూడ దైవవాణి అవసరాన్ని కల్గియుంటాయి.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు అన్నహల్ అధ్యాయపు 70వ సూక్తి **సుమ్మకులి మిన్ కుల్లిస్సమరాతి వఅస్లుకీ సుబుల రబ్బికి జులులన్ యఖ్రుజు మిమ్ బుతూనిహా షరాబున్ ముఖ్తలిఫున్ అల్వానుహు ఫీహి షిఫాఉన్ ల్లిన్నాసి ఇన్న ఫీ జాలిక ల ఆయతన్ ల్లి ఖౌమిన్ యతఫక్కరూన్** ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

ఈ సూక్తిలో తేనటీగను గూర్చి ఇంకా వివరముగా తెలిపాడు. రకరకాల పూలు, పండ్ల నుండి మాధుర్యాన్ని సేకరించుము, ఆ తరువాత మేము నీలో కల్పించిన ప్రత్యేకతల ద్వారా పనిచేస్తూ దేవుని ఆదేశం ప్రకారం నడుచుకుంటూ తేనెను తయారు చేయమని మేము తేనటీగకు సందేశాన్ని పంపుతాము. మరల ఇలా తెలిపాడు. ఆ తరువాత తేనె తయారు చేయబడినచో అది అనేక రకరకాలలో, అనేక రంగులలో ఉంటుంది. కాని అన్ని రంగులు, అన్ని రకాల తేనెలో ఉన్నటు వంటి ప్రత్యేకత ఏమిటనగా అది ప్రజలకు స్వస్థతను చేకూర్చుటకు దోహద పడుతుంది.

ఇందులో కూడ మానవులపై అవతరించే దైవవాణిని గూర్చి తెలుపడం జరిగింది. ఆ దైవవాణి కూడ వివిద రూపాలలో, వివిధ సమయాలలో అవతరిస్తుంది. ఒక ప్రవక్త బోధనలకంటే మరొక ప్రవక్త బోధనలలో కొన్ని విషయాలు భిన్నముగా ఉంటాయి. అయినా కూడ ప్రతి ప్రవక్తపై అవతరించు దైవవాణి ఆయా ప్రవక్తలు అవతరించిన జాతికొరకు స్వస్థత చేకూర్చునట్లుగా ఉంటాయి.

ఫస్లుకీ సుబుల రబ్బికి జులులన్ ద్వారా తెల్పు విషయమేమనగా, ప్రతి వ్యక్తి దైవవాణిని పొందవచ్చును. కాని అందుకు షరతు ఏమిటనగా, అతడు అల్లాహ్ తాలా తెల్పిన మార్గంలో పూర్తి విధేయతతో నడుచుకోవాలి. ఇక స్వభావరీత్య చూసినచో అది చెడిపోకుండా చూసుకోవాలి. తన స్వభావంను అతడు పరిశుద్ధముగా ఉంచుకొని, అంతరాత్మలో అవతరించు లోగడ నిజానికి మానవులే గాకుండా అన్ని రకాల ప్రాణులపైకూడ అవతరింపజేయునట్టి దైవవాణికి అనుగుణముగా నడుచుకున్నచో అప్పుడు అల్లాహ్ తాలా వారిపై తేనటీగలపై అవతరింపజేయునట్టి దైవవాణిని కూడ అవతరింపజేయును. అనగా ప్రత్యేకమైనది. అట్టి దైవవాణిలో మానవజాతి శ్రేయస్సుకు కావలసిన సామార్థ్యం ఉంటుంది. అనగా మానవ బలహీనతలను దూరం చేసి మానవున్ని పరిపూర్ణుడిని చేస్తుంది.

ఇన్నఫి జాలిక ల ఆయతన్ ల్లిఖౌమిన్ యతఫక్కరూన్ లో తెల్పబడు విషయమేమనగా, దైవవాణి అవతరించకుండా ఈ ప్రపంచంలో ఏ పని జరుగదు. మార్గదర్శనం చేయు పనిని నేనే స్వయముగా చేస్తాను అని పలుకు మానవుడు అసత్యం పలుకును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశంపై ప్రత్యేకమైన శ్రద్ధను చూపించారు. (12వపేజిలో చదువుము)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2062) ఉబైద్ బిన్ ఉమైర్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబూమూసా అష్రీ రజి గారు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహ్ అన్హును కలవడానికి అనుమతిని కోరారు. అందుకు వారు అనుమతించలేదు. వారు (హజ్రత్ ఉమర్ రజి) ఏదో ముఖ్యమైన పనిలో ఉన్నట్లుగా అర్థమవుతుంది. హజ్రత్ అబూమూసా అష్రీ రజి తిరిగి వెళ్ళిపోయారు. కొంత సమయం తరువాత హజ్రత్ ఉమర్ రజి పని ముగించుకొని, నేను అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ రజి(అబూమూసా) పిలుపును విన్నట్లున్నాను. కావున వారిని (లోనికి రావడానికి) అనుమతించండి అని ఆదేశించారు. వారు వెళ్ళిపోయారని ఉమర్ రజికు చెప్పడం జరిగింది. ఫలితముగా హజ్రత్ ఉమర్ రజి వారిని పిలిపించారు ( ఇలా ఎందుకు చేశావు అని అడిగారు) అప్పుడు వారు (హజ్రత్ అబూ మూసా రజి) మాకు ఈ విధముగానే ఆదేశించడమైనది (అనగా అనుమతి లేనిచో తిరిగి వెళ్ళిపొమ్ము) అని తెలిపారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఈ ఆదేశానికి సాక్ష్యాన్ని మీరు చూపించ వలసి ఉంటుంది అని అన్నారు. అందుకు వారు అన్సార్‌లు ఉన్నటు వంటి సమావేశం వద్దకు వెళ్ళారు. వారిని అడిగారు. అక్కడ ఉన్నవారు ఈ విషయంలో మాలో ఎవరు కూడ సాక్ష్యాన్ని ఇవ్వడానికి రాలేరు కాని మాలో పిన్న వయస్సు గలవాడు అనగా అబూ సయీద్ ఖుద్రీ రజి వచ్చును అని అన్నారు. కావున అబూ సయీద్ ఖుద్రీ రజిను వెంటబెట్టుకొని వెళ్ళారు. (వారి సాక్ష్యాన్ని విన్న తరువాత) హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఆదేశం నాకు గుర్తులేదా? బహుశా మార్కెట్‌లో కొనుగోలు అమ్మకాలు ఈ విషయాన్ని మర్చిపోవునట్టు చేసి ఉండవచ్చును. అనగా వారు రజి వ్యాపారం కోసం బయటి ప్రాంతాలకు వెళ్ళేవారు. (బుఖారి)

**ఈ సంచికలోని అంశాలు:**

1⇔ జుమా ప్రసంగం 27 మే 2022 ......2వ పేజిలో..

2 ⇔ హుజూర్ అన్వర్ గారి పర్యటనల నివేదిక.....8వ పేజిలో

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఈ రోజు మే 27వ తేది. ఈ రోజును అహ్మదియ్య జమాఅత్ సభ్యులు ఖిలాఫత్ దినోత్సహాంగా జరుపుకుంటారు. మనం ప్రతి సంవత్సరం ఖిలాఫత్ దినోత్సవంను ఈ తేదిన లేదా ఒకటి రెండు రోజులు వెనుకా ముందు జరుపుకుంటాము. కాని ఎందుకు?. ఈ ప్రశ్నకు గల సమాధానాన్ని మనం ఎల్లప్పుడు మన ముందు ఉంచుకోవాలి. మన పిల్లలకు, మన వారసులకు ఈ అంశంను గూర్చి ఆలోచించమని, పరిశోధించమని తెలియజేయాలి.

“కనుక ఓ ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్ధతి ఇదే. విరోధుల రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ తన ప్రాచీన పద్ధతిని విడిచి పెట్టుట అసాధ్యము.

ప్రతి అహ్మదీయుడు ఖిలాఫత్ పట్ల స్వచ్ఛత, విధేయతతో కూడ అనుబంధాన్ని ఏర్పర్చుకోవాలి. ఈ ప్రామాణికానికి చేరుకున్న వారే బైఅత్ హక్కును నెరవేర్చినవారు అవుతారు. ఇది సాధ్యమైనప్పుడే మనం నేడు జరుపుకుంటున్న ఖిలాఫత్ దినొత్సవం హక్కును కూడ చెల్లించిన వారము అవుతాము.

అల్లాహ్ తాలా అందరిని ఖిలాఫత్ తో బైఅత్ హక్కును చెల్లించు వారలను చేయుగాకా!. అల్లాహ్ తాలా అనుగ్రహాలను కూడ పొందువారలను చేయుగాకా!.

## సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 27 మే 2022, (27 హిజ్రత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَ اِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈ రోజు మే 27వ తేది. ఈ రోజును అహ్మదియ్య జమాఅత్ సభ్యులు ఖిలాఫత్ దినోత్సహాంగా జరుపుకుంటారు. మనం ప్రతి సంవత్సరం ఖిలాఫత్ దినోత్సవంను ఈ తేదిన లేదా ఒకటి రెండు రోజులు వెనుకా ముందు జరుపుకుంటాము. కాని ఎందుకు?. ఈ ప్రశ్నకు గల సమాధానాన్ని మనం ఎల్లప్పుడు మన ముందు ఉంచుకోవాలి. మన పిల్లలకు, మన వారసులకు ఈ అంశంను గూర్చి ఆలోచించమని, పరిశోధించమని తెలియజేయాలి. ఈ దినోత్సవం యొక్క ప్రారంభం 27 మే 1908వ తేదిన మొదలైనది. అల్లాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం మనపై తన అనుగ్రహాన్ని కురిపిస్తూ అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థను ప్రారంభించాడు. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో జమాఅత్ అభివృద్ధి కొరకు చేసిన వాగ్దానాలను ఈ రోజున పూర్తి చేసి చూపాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొంత కాలం నుండి తమ జమాఅత్ సభ్యులకు ఈ విషయాన్ని గూర్చి అనగా మరణం నుండి ఎవరు తప్పించుకోలేరు అని తెల్పుతూనే వచ్చారు. ప్రవక్తలు కూడ తమ బాధ్యతలను పూర్తి చేసిన తరువాత వారిని అల్లాహ్ తాలా తన వద్దకు పిలుచుకుంటాడు. హుజూర్ అలైహిస్సలాం తిరిగి వెళ్ళిపోవలసిన సమయం చాలా సమీపంలో ఉన్నదని హుజూర్ (అ) స్వయముగా పదే పదే జమాఅత్ సభ్యులకు తెలిపారు. దానికితోడుగా ఒక శుభవార్తను కూడ అందించారు. అదేమనగా హుజూర్ (అ) స్థాపించిన ఈ జమాఅత్ పెరుగుతుంది, విస్తరిస్తుంది, అభివృద్ధి చెందుతుందని, హుజూర్ (అ)తో అల్లాహ్ తాలా చేసిన వాగ్దానాలన్నింటిని తప్పకుండా పూర్తి చేస్తాడని కూడ తెలిపారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ జమాఅత్ అభివృద్ధి చెందుతుంది. ఈ అభివృద్ధిని ఎవరు కూడ అడ్డుకోలేరు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ ఒక ప్రవచనం ద్వారా తమ కాలం నుండి చివరికి కాలం వరకు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరియు వారి తరువాత వరకు కొనసాగునట్టి వారు స్థాపించిన ఖిలాఫత్ వ్యవస్థను గూర్చి ఒక నామూనాను చూపారు. ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల సమావేశంలో ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా కోరినంత కాలం మీలో ప్రవక్తుత్వం ఉండును. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన వ్యక్తిత్వం అనుచరులలో ఉండును. ఆ తరువాత దానిని తీసుకోబడును. ఫలితముగా ప్రవక్తుత్వ విధానంలో నడుచునట్టి ఒక ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమగును. అనగా పూర్తి స్థాయిలో ప్రవక్త అడుగుజాడలో నడుచునట్టి ఖిలాఫతే రాషిదా కొనసాగును. అల్లాహ్ తాలా కోరినప్పుడు ఆ అనుగ్రహాన్ని కూడ తీసుకొనును. గత కొంత కాలం నుండి నేను బద్రీ అనుచరుల ప్రస్తావనల పరంపరలో ఖులఫాయే రాషిదీన్‌లను గూర్చి కూడ ప్రస్తావించుచున్నాను. ప్రస్తుతం హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి ప్రస్తావన కొనసాగుచున్నది. ఖలీఫాల అందరిలో ఎంతో స్పష్టముగా తెలియునట్టి విషయమేమనగా, అందరు నిస్వార్థముగా ఆం హజ్రత్ సల్లాహు అలైహి వసల్లం గారి సాంప్రదాయమునకు అనుగుణముగా నడుచుకుంటూ , ఖుర్ఆన్ కరీంను తమ నడవడికకు ఆదర్శముగా భావించుకుంటూ తమ ఖిలాఫత్ కాలంను పూర్తి చేసినట్లు తెలుస్తుంది. ఒక విధముగా చెప్పదలచినచో వారు ప్రతి అడుగులో ప్రవక్తుత్వ విధానంలో నడుచుటకు అన్ని వేళల ప్రయత్నించారు. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమ ప్రవచనాన్ని కొనసాగిస్తూ ఇలా తెలిపారు. మరల హింసలకు గురి చేయు చక్రవర్తులు పాలించెదరు. తద్వారా ప్రజల మనస్సులు భారంగా, బాధతో నిండియుండును. ఈ కాలం గడిచిన తరువాత దేవుని ఆకాంక్ష మేరకు అంతకు మించి దైర్జన్యం చేయు రాజుల రాజ్యం ఏర్పడును.

చరిత్ర కారులు ఈ వాస్తవాన్ని కూడ చూశారు. నేడు కూడ ముసల్మానులలో ధర్మావగాహణ లేని ముస్లిం పాలకులు వారి వారి ప్రజలను ఈ విధముగానే హింసిస్తూ పరిపాలన చేస్తున్నారు. రాజకీయ ప్రభుత్వాలు అయినా లేక చక్రవర్తిత్వ ప్రభుత్వాలే అయినా. ఒక వర్గం వారే అయినా ఇతర వర్గాల వారే అయినా. ఎవరి చేతికి ప్రభుత్వ పగ్గాలు చిక్కిన కూడ వారిపై ప్రాపంచికత తాండవిస్తుంది. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఇవన్నియు ఈ సమాజం ఎదుర్కొవలసి ఉండును. ఆ తరువాత అల్లాహ్ తాలా కరుణా ఉత్సాహంతో పొంగిపొర్లును. ఆ తరువాత ఈ దౌర్జన్యపు ప్రభుత్వాలను అంతమొందించును.

ఆ తరువాత ప్రవక్తుత్వ విధానంపై కొనసాగు ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమవును. ఈ శుభవార్తను అందించిన తరువాత హుజూర్ (స) మౌనంగా ఉండిపోయారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 6, పుట 285, హదీస్ అన్నుమాన్ బిన్ బషీర్ హదీస్ 18596, ఆలిముల్ కుతుబ్ బెహరూత్ 1998)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దౌర్జన్యం, దుష్టత్వం అంతమగును అని చేసిన భవిష్యవాణి మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ గారి ఖలీఫాల బైఅత్‌లో చేరినవారందరికి మరియు వారి బోధనలకు అనుగుణముగా తమ జీవితాలను కొనసాగించువారికి వర్తిస్తుంది.

అల్లాహ్ తాలా ఒక వ్యవస్థను ఏర్పాటు చేశాడు. ఒకవేళ ప్రజలు ఈ వ్యవస్థలోకి రాకుండా, మొండిగా వ్యవహరిస్తూ ఉన్నచో ఫలితము గతంలో మాదిరిగానే వెలువడుతుంది, వెలువడింది. నేడు కూడ ముసల్మానులు ఆ ఫలితాలను చూస్తునే ఉన్నారు. అల్లాహ్ తాలా ఆయా ప్రజానికి బుద్దిని, జ్ఞానాన్ని ప్రసాదించుగాకా!. వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యమైన దాసుడిని గుర్తుంచు వారగుదురు గాకా!. అంతేగాని వారు వ్యతిరేకిస్తూ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జమాఅత్‌పై దౌర్జన్యం, దుష్టత్వాలు చేయువారు కాకుండ ఉందురు గాకా!. మొత్తానికి ఇక్కడ ఎంతో స్పష్టముగా తెలియజేయబడిన విషయమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ శుభవార్తను అనగా చివరి కాలంలో కూడ ప్రవక్తుత్వ విధానంలో ఖిలాఫత్ వ్యవస్థ

పున:ప్రారంభించబడుతుందని తెల్పిన తరువాత మౌనంగా ఉండడం అనేది ఈ వ్యవస్థ చాలా కాలం వరకు కొనసాగుతుందని అర్థం.

కొందరు వ్యక్తులు కొన్ని విషయాలను సరిగా అర్థం చేసుకోకపోవడం వలన మౌనంగా ఉండడం అంతే ఈ వ్యవస్థ కూడ అనగా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత ఏర్పడిన ఖిలాఫత్ వ్యవస్థ త్వరగా అంతమవుతుంది అని మాట్లాడుతుంటారు. కాని వీరందరు తప్పుడు భావనలో ఉన్నారు. ఈ విషయాన్ని గూర్చి స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ వ్యవస్థ కొనసాగుతూ ఉండునట్టి వ్యవస్థ అని ఎంతో స్పష్టముగా తెలియజేశారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో అల్లాహ్ తాలా చేసిన వాగ్దానాలు తప్పకుండా పూర్తి గావించబడుతాయి. భూమ్యాకాశములు మాట తప్పవచ్చును కాని దేవుని వాగ్దానాలు పూర్తి గాకుండా ఎవరు అడ్డుకోలేరు. మొత్తానికి ఖిలాఫత్ వ్యవస్థ నిరంతరం కొనసాగునట్టి వ్యవస్థ. ఈ అంశంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు జమాఅత్ సభ్యులను ఉద్దేశించి ఇలా తెలిపారు: "కనుక ఓ ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్ధతి ఇదే. విరోధుల రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ తన ప్రాచీన పద్ధతిని విడిచి పెట్టుట అసాధ్యము. అందువలన నేను మీ ముందు ప్రస్తావించిన విషయమును గూర్చి మీరు దు:ఖించకుడు" అనగా తమ మరణ వార్తను గూర్చి తెల్పుచున్నారు. " మీ హృదయాలు కలత చెందరాదు. ఎందుకనగా మీరు రెండవ శక్తిని చూడటము కూడ అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకుండునది. నేను వెళ్ళే వరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతోనే ఉండును. ఈ దైవ వాగ్దానము బరాహీనే అహ్మదియ్యలో గలదు. "(అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 305)

హుజూర్ (అ) గారి ఈ పదాలు అనగా అల్లాహ్ తాలా వాగ్దానం చేశాడు. అతడు రెండవ శక్తిని అనగా ఖిలాఫత్ ను మీలో ప్రళయ దినము వరకు కొనసాగిస్తాడు, ఖిలాఫతే అహ్మదియ్యత్‌ను కాపాడు వారు ఎల్లప్పుడు జన్మిస్తూనే ఉంటారు అని ఎంతో స్పష్టముగా తెల్పుచున్నాయి. కావున ఈ ఖిలాఫత్ వ్యవస్థతో ముడిపడి ఉన్న మనం , మరియు మన సంతానాన్ని కూడ ముడిపడి ఉండాలని ప్రోత్సహించువారము నిజంగా అదృష్ట వంతులం. కాని అహ్మదియ్య ఖిలాఫత్‌ను ఒక కాలానికి పరిమితం చేయాలను కున్నవారు, ఇలాంటి ఆలోచనలు కల్గియున్నవారు దురదృష్ట వంతులు. ఇలాంటి వారు ఎల్లప్పుడు అపజయానికి, నిరాశకు గురవుతూనే ఉంటారు.

జమాఅత్ చరిత్ర కూడ మనకు తెల్పునదేమనగా, వ్యతిరేకులు మొదటి ఖలీఫా లేదా రెండవ ఖలీఫా ఎన్నిక సమయంలో అపజయాన్ని మూట కట్టుకున్నారు.

మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖిలాఫత్ వ్యవస్థ స్థిరముగా కొనసాగుతుంది అని స్పష్టముగా తెల్పుచూ మరల ఇలా వివరించారు. " ఆ వాగ్దానం (అనగా ఖిలాఫత్‌ను ఏర్పాటుచేయు వాగ్దానం) నాకు సంబంధించినది కాదు. నిజానికి అది మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ అనుయాయులు గల ఈ సంఘాన్ని ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ నుడివెను. కావున మీ పై నా ఎడబాటు దినము తప్పక వచ్చును. ఆ తరువాత శాశ్వత వాగ్దాన దినము వెలువడును. మన అల్లాహ్ సత్య వాగ్దానములు చేయువాడు. విశ్వాసవంతుడు మరియు సత్యమైన అల్లాహ్. అతడు అన్ని వాగ్దానములను నెరవేర్చును. ఇవి ప్రపంచ అంతిమ దినములు. ఎన్నో ఆపదలు సంభవించు సమయమిది అయినను దేవుడు చేసిన వాగ్దానము లన్నియు పూర్తి అయ్యే వరకు ఈ ప్రపంచము ఉండును. " ఇంకా అసంఖ్యాకమైన దేవుని వాగ్దానాలు పూర్తి కావలసి యున్నవి. మరల వారు (అ) ఇలా తెలిపారు: "నేను అల్లాహ్ తాలా వైపు నుండి ఒక శక్తి రూపములో అవతరించాను. మరియు నేను అల్లాహ్ వైపు నుండి ఒక శరీర అకృతి దాల్చిన ఒక దైవ శక్తిని. నా తరువాత మరి కొందరు అవతరింతురు. వారు ద్వితీయ శక్తిని ప్రదర్శింతురు. "

(అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 305-306)

మొత్తానికి అల్లాహ్ తాలా ఇస్లాం యొక్క పునరుద్ధరణ మరియు అభివృద్ధిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాలు, ఏ విషయాలు పూర్తి గావించబడుతాయని అల్లాహ్ తాలా వారి (అ)కి తెల్పినారో అవన్నియు ఇన్షా అల్లాహ్ తాలా తప్పకుండా పూర్తి అవుతాయి. ఆ వాగ్దానాలన్నియు నెరవేర్చబడును. ఇస్లాం యొక్క ఆధిపత్య దినమును ఇన్షా అల్లాహ్ జమాఅత్ సభ్యులు తప్పకుండా చూస్తారు. జమాఅత్ యొక్క అభివృద్ధిని కూడ జమాఅత్ ప్రజలు చూస్తారు. ఇన్షా అల్లాహ్. ఖిలాఫత్‌తో ముడి పడి ఉన్నవారు, అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలకు వారసులు అవుతూనే ఉంటారు.

జమాఅత్ అహ్మదియ్య ప్రపంచంలో విస్తరించు విషయంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ విధముగా తెల్పినారు. ఈ క్రమంలోనే వారు (అ) తమ జమాఅత్ ఆధిక్యతను గూర్చి ఇలా తెలిపారు: "అల్లాహ్ సాంప్రదాయమిది. మానవున్ని భూమిపై పుట్టించినప్పటి నుండి అతడు తన సందేశహరులకు, ప్రవక్తలకు సహాయము చేస్తు, వారికి విజయాన్ని చేకూరుస్తాడనే ఈ సాంప్రదాయాన్ని నిరంతరము కొనసాగిస్తు వచ్చాడు. దీనిని గూర్చి ఈ విధముగా ఉపదేశిస్తున్నాడు. కతబల్లాహు ల అఘ్లిబన్న అనా వ రుసిలీ (ముజాదలతు:22) ఈ విజయమేమనగా అల్లాహ్ తర్కము భూమిపై పూర్తి కావాలని, దానిని ఎవరు ఎదుర్కోకూడదని ప్రవక్తలు, సందేశహరులు అభిప్రాయపడుతుంటారో అదే విధముగా అల్లాహ్ గొప్ప చిహ్నముల ద్వారా వారి నిజాయితీని బహిర్గతపరుచును. ఏ యదార్థమునైతే వారు ప్రపంచములో వ్యాపింపజేయదలిచారో దాని భీజము వారి హస్తములతోనే విత్తడము జరుగుతుంది. కాని వారి హస్తములతో దానిని సంపూర్ణం చేయడు..........తరువాత తన శక్తి రెండవ హస్తమును ప్రదర్శించి అసంపూర్ణ లక్ష్యాలను సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి పరచు సామాగ్రిని కల్పిస్తాడు. " (అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 304)

మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన భవిష్యవాణులు, అల్లాహ్ తాలా వాగ్దానాలను గూర్చి చేసిన ప్రస్తావనలు అవన్నియు వాటి పూర్తి స్థాయి వరకు చేరుకుంటాయి. ఈ కార్యము వారు (అ) తరువాత ఏర్పడిన ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా పూర్తి చేయబడుతుంది.

అల్లాహ్ తాలా జమాఅత్‌ను ప్రగతిపథంలో నడిపించును, నడిపిస్తున్నాడు కూడ. స్వయముగా ప్రజలకు మార్గదర్శకం చేస్తున్నాడు. ఖిలాఫత్‌తో వారిని అనుసంధానం చేస్తాడు. చేస్తున్నాడు కూడ. లేనిచో ఇది మానవ శక్తితో కూడిన కార్యము కాదు. జమాఅత్ సభ్యులను మరియు వర్తమాన ఖలీఫాను ఒక పటిష్టమైన అనుబంధంలో ముడివేశాడు. ఇందుకు ఉదాహరణ మరెక్కడ కనిపించదు. ఇది మానవ కార్యము కాదు. అల్లాహ్ తాలా కేవలం ఆది నుండి జమాఅత్‌లో ఉన్నవారినే ఖిలాఫత్‌తో అనుసంధానం చేయకుండా తరువాత కాలంలో జమాఅత్‌ను స్వీకరించిన వారి హృదయాలను, ఇంకా వారికి జమాఅత్ శిక్షణ పూర్తి స్థాయిలో ఇవ్వకుండానే వారిని కూడ ఖిలాఫత్‌తో అనుసంధానం చేస్తున్నాడు. ఇది కేవలం దేవుని పని. బైఅత్ చేసిన తరువాత కూడ సభ్యులు ఈ స్వచ్ఛతను, విధేయతను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల చూపించేవారు. అదే విధముగా ఆ స్వచ్ఛతను, విధేయతను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి లక్ష్యాన్ని నెరవేర్చుటకు వారి అలైహిస్సలాం పేరుతో ప్రారంభమైన అహ్మదియ్య ఖిలాఫత్ పట్ల కూడ చూపించారు, చూపిస్తున్నారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి గారి బైఅత్ ప్రజలు చేసిన విధానంను చూసినచో అది అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక సహాయ సహకారాలతో కూడినదని కాకుండా దానిని మరేమి అనగలం.

కేవలం కొంతమంది దాంభీకులను వీడి, వీరు అన్ని సమాజాలలో ఉంటారు. మిగిలిన వారు ఖిలాఫత్ కు అంకితమై, అర్పితమై పోయారు. దాంబీకులను హుజూర్ (అ) మొదటి నుండి వారి విశ్వాసానికి అనుగుణముగానే ఉంచారు. వారికి ఎదురించే సహాసం లేకుండా పోయింది. మరల రెండవ ఖలీఫా ఎన్నిక సమయంలో ఆ దాంబీకుల కుట్రలు, కుతంత్రాలకు పాల్పడినా కూడ, ఆ దాంబీకులు ఆశలు రేపిన, అల్లరులు చేసిన, అలజడులు సృష్టించిన జమాఅత్ సభ్యులు మాత్రం హజ్రత్ మియాఁ సాహెబ్ రజి , హజ్రత్ మిర్జా మహ్మూద్ అహ్మద్ గారిని రెండవ ఖలీఫా గా ఎన్నుకొని బైఅత్ చేశారు. మొదటి ఖలీఫా కాలంలో ఉన్న దాంబీకులే రెండవ ఖలీఫా కాలం వరకు జమాఅత్‌లో ఉన్నారు. ఆ తరువాత జమాఅత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందినదో ప్రపంచం చూసింది. ప్రపంచంలో మిషన్ హౌజ్‌లు తెరిచారు, మస్జిద్‌లను నిర్మించారు, లిటరేచర్స్‌ను ముద్రించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిర్వర్తించుటకు వచ్చిన పనిని వారు (రజి ) ముందుకు తీసుకవెళ్ళారు.

మరల మూడవ ఖలీఫా సమయం వచ్చినప్పుడు ప్రభుత్వం తరుపున అనేక కఠినాతి కఠినమైన దాడులు ఎదురైనా కూడ అల్లాహ్ తాలా జమాఅత్‌ను అభివృద్ధి పథంలోనే నడిపించాడు. జమాఅత్ చేతికి చిప్పను పట్టిస్తానని ప్రగల్భాలు పలికిన వారే ప్రపంచం నుండే చాలా నీచమైన స్థితిలో వెళ్ళిపోయారు.

మరల నాలుగవ ఖలీఫా సమయంలో అభివృద్ధి అనేది ఒక నూతన ఒరవడిని

తెరుచుకున్నది. అల్లాహ్ తాలా సహాయ సహకారములతో ఒక నూతన వ్యవస్థను మనం చూశాము. ఇస్లాం ప్రచారం కోసం నూతన మార్గాలు తెరుచుకున్నాయి. ఖలీఫా చేతులను నరకాలని చూసిన వారి చేతులే తెగిపోయాయి. పైగా ఆకాశంలో వారి శరీరాలే ముక్కలు ముక్కలై చెల్లాచెదురైనవి. కాని జమాఅత్ యొక్క ప్రగతి మాత్రం ఏ మాత్రం ఆగలేదు. ప్రచార పరంగా చాలా విశృత స్థాయిలో అనేక మార్గాలు తెరుచుకున్నాయి. ఎం.టి.ఏ ప్రారంభించడం జరిగింది. తద్వారా ప్రతి ఇంటికి జమాఅత్ సందేశం చేరడం ప్రారంభించింది. వీటి అన్నింటిని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాలను పూర్తి చేయు ప్రక్రియగానే చెప్పుకోవచ్చును. ఒకవేళ అర్థం చేసుకునే వారు ఉన్నచో ఇదే నిజం. వీటిని అల్లాహ్ తాలా వాగ్దానాలు పూర్తి కావడం అననిచో ఇవి మరేమిటి?.

మరల ఐదవ ఖలీఫా సమయంలో కూడ అల్లాహ్ తాలా తన ప్రత్యేక సహాయ సహకారాలను ప్రదర్శించడం ప్రారంభించాడు. ఎం.టి.ఏ ద్వారనే ఇస్లాం సందేశాన్ని వ్యాపింపజేయు కార్యక్రమము, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి లక్ష్యాన్ని నెరవేర్చుటకు నూతన మార్గాలను ఎన్నింటినో ఏర్పాటు చేశాడు. ఒక దాని నుండి నేడు 7, 8 ఎం.టి.ఏ చానల్స్ వివిధ భాషలలో పని చేస్తున్నాయి. ప్రపంచంలోని అనేక భాషలలో అనేక కార్యక్రమాలు అనువాదించబడ్డాయి. గతంలో ప్రపంచంలోని ఏయే ప్రాంతాలకు ఎంటిఏ చేరలేదో నేడు ఆయా ప్రాంతాలకు కూడ ఎంటిఏ చేరుతుంది. ఆయా ప్రాంతాలలో, ఆ ప్రాంతీయ భాషలలో, ఆయా ప్రజలకు, ఆయా దేశవాసులకు, ఆ ప్రాంతీయ వాసులకు జమాఅత్ సందేశం అనగా నిజమైన ఇస్లాం బోధనలను అందిస్తున్నాయి. తద్వారా లక్షలాది మంది సహృధయులకు అహ్మదియ్యత్ స్వీకరించు భాగ్యము లభిస్తున్నది.

మరల అల్లాహ్ తాలా ఏం.టి.ఏ మరియు రేడియో కార్యక్రమాల ద్వారానే గాకుండా స్వయముగా ప్రజలకు మార్గదర్శనం చేస్తున్నాడు. ప్రజలకు స్వప్నాల ద్వారా మరియు వివిధ లిటరేచర్స్ ద్వారా అహ్మదియ్య సందేశాన్ని స్వీకరించు భాగ్యాన్ని కల్పిస్తున్నాడు. మనం అహ్మదియ్య చరిత్రను చూసినచో మనకు తెలియు విషయమేమనగా, అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసింప జేయుటకు వారి (అ) కాలంలో ఏ విధముగా స్వయముగా ప్రజలకు మార్గదర్శనం చేశాడు?. మరల ఈ పరంపరను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి కాలంలో కూడ ఎలా కొనసాగింపజేశాడు, ఏ విధముగా అల్లాహ్ తాలా స్వయముగా మార్గదర్శకం చేశాడు? అనే విషయాలు మనకు తెలుస్తాయి. సహృదయాలు కల్గిన వారు జమాఅత్‌లో చేరేవారు. రెండవ ఖలీఫా కాలంలో కూడ ఇలాంటి ఎన్నో విశ్వాసవంతమైన సంఘటనలు జరిగినాయి. పూర్వపు అహ్మదీయులు, వారి కుటుంబాలలో వారి పూర్వకులకు అహ్మదియ్యత్ స్వీకరించు భాగ్యమును అల్లాహ్ తాలా ఎలా కల్పించాడు? అనే విషయాలు కూడ చర్చించుకుంటున్నారు. మరల మూడవ ఖలీఫా కాలంలో కూడ ఈ పరంపర ఇలాగే కొనసాగింది. నాలుగవ ఖలీఫా కాలంలో అనేక మంది సహృధయులకు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును అల్లాహ్ తాలా కల్పించాడు. ఇవన్నియు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాల ఫలితాలే. ఇలా ప్రతి ఖలీఫా కాలంలో జమాఅత్ ప్రగతిని సాధిస్తూనే ముందుకు సాగింది. 5వ ఖిలాఫత్ కాలంలో కూడ అల్లాహ్ తాలా ఇలాంటి పరంపరనే కొనసాగిస్తున్నాడు. అల్లాహ్ తాలా ప్రచారం కోసం నూతన మార్గాలను తెరుస్తూనే ఉన్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సందేశాన్ని, ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను వినడానికి , అర్థం చేసుకోవడానికి అల్లాహ్ తాలా ప్రజల హృదయాలను మళ్ళిస్తున్నాడు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి అనగా వాటిని చూసినచో ఇవి కేవలం అల్లాహ్ యొక్క ప్రత్యేక సహాయ సహకారాలని సులువుగా అర్థం చేసుకోవచ్చును. మానవ ప్రయత్నం ద్వారా కూడ ఈ స్థాయిలో ప్రజలు స్వీకరించుటకు సిద్ధముగా ఉండరు. అల్లాహ్ తాలా ఏ విధముగా ప్రజల హృదయాలను ఇస్లాం మరియు అహ్మదియ్యత్ వైపు మళ్ళిస్తున్నాడు?. వారిపై అహ్మదియ్య ఖిలాఫత్ యొక్క సత్యతను ఏ విధముగా బహిర్గతం చేస్తున్నాడు?. ఏ విధముగా ప్రజల హృదయాలలో ఖిలాఫత్ పట్ల అభిమానాన్ని పెంచుతున్నాడు? అనే అంశాలపై నేను కొన్ని సంఘటనలను ప్రస్తావించుతాను.

గనీబసావూ అనే దేశం ఆఫ్రీకాలోనే చాలా సుదూరంలో ఉన్నటు వంటి దేశం. అక్కడ అబ్దుల్లాహ్ సాహెబ్ అనే మిత్రుడు ఉన్నాడు. గతంలో వారు క్రైస్తవులు. వారు ఇలా తెలిపారు: కొన్ని రోజుల ముందు వారు ఒక స్వప్నాన్ని చూశారు. ఒక వ్యక్తి తెల్లని గడ్డంతో, తలపాగ చుట్టుకొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నాడు. ప్రజలు మౌనంగా ఎంతో శ్రద్ధతో వారి ప్రసంగాన్ని వింటున్నారు. మరల వారు ఇలా తెలిపారు: ప్రసంగించు వారి ప్రసంగం చాలా సాధారణముగా, మా ప్రసంగీకులకు భిన్నముగా ఉన్నది. వారు కన్నులు తెరిచి చూడగా వారికి ఏమి అర్థం కాలేదు. ఆ తరువాత వారు ఆ కలను మర్చిపోయారు. మరల కొన్ని రోజుల తరువాత వారికి మరల మొదటి కలతో సంబంధం ఉన్నట్లుగా మరొక కల వచ్చింది. ఫలితముగా అతని మేదస్సులో ఆ ప్రసంగీకుడి ముఖము ముద్రపడిపోయింది. మూడవ సారి కూడ వారికి అలాంటి కలయే వచ్చింది. ఈ సారి వారు అసలు ఈ వ్యక్తి ఎవరు? అని తెలుసుకోవడానికి ప్రయత్నించడం మొదలు పెట్టారు. కాని తెలుసుకోలేక పోయారు. ఒక రోజు అనుకోకుండా వారు వారి గ్రామానికి సమీపంలో ఉన్నటు వంటి ఫ్రైయిన్ నగరంలోని మన మస్జిద్‌కు వెళ్ళారు. ఆ రోజు శుక్రవారం. జమాఅత్ సభ్యులు ఎం.టి.ఏ ద్వారా నా జుమా ప్రసంగాన్ని వింటున్నారు. మరల వారు ఇలా తెలిపారు: నన్ను చూడగానే వారు వెంటనే మౌల్వీ గారితో జుమా ప్రసంగాన్ని ఇస్తున్న ఈ వ్యక్తి ఎవరు? అని అడిగి తెలుసుకున్నారు. అందుకు మన మౌల్వీగారు వీరు మా ఖలీఫా గారు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు వారు మౌనంగా జుమా ప్రసంగాన్ని వినసాగారు. జుమా ప్రసంగం తరువాత సభ్యులతో కలసి నమాజ్‌కూడ చదివారు. నమాజ్ చదివిన తరువాత వెంటనే లేచి నిలబడ్డారు. ఆ తరువాత అందరి ముందు నేను ఈ రోజు ఇస్లాంను స్వీకరిస్తున్నాను అని ప్రకటించారు. ఆపై ఇలా తెలిపారు. దేవుడు మూడుసార్లు నాకు కలలో ఈ వ్యక్తిని చూపించాడు. ఫలితముగా నా ఆత్మకూడ ప్రభావితం చెందింది. నేను చాలా రోజులుగా ఈ వ్యక్తి కోసం అన్వేషిస్తున్నాను. కాని అనుకోకుండా ఈ రోజు నేను మీ మస్జిద్‌కు వచ్చాను. మీ ఖలీఫాగారిని చూశాను. నేను కలలో చూసిన ముఖమే వీరిది. నేను కలలో చూసిన దృశ్యాన్నే ఇక్కడ చూశాను. అనగా ప్రజలు మౌనంగా జుమా ప్రసంగాన్ని వింటున్నారు. కావున నేను ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌లో చేరుతున్నాను అని ప్రకటించారు.

ఒక సుదూర ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ముందుగా ఒక కల చూస్తాడు. ఆ తరువాత అలాంటి దృశ్యమే కనిపించు నట్లు అల్లాహ్ తాలా సామాగ్రిని ఏర్పాటు చేసి అతనికి మార్గదర్శనం చేస్తాడు.

మాతో ఇలా ఎందుకు జరుగడం లేదు? అని కొందరు ప్రశ్నిస్తుంటారు. ఇది అల్లాహ్ అనుగ్రహం. అతడు కోరుకున్న వారికి అతడు మార్గదర్శనం చేస్తాడు. కాని అందుకోసం పవిత్రమైన మనస్థత్వం తప్పకుండా ఉండాలి. అల్లాహ్ తాలా వైపు తప్పకుండా మోకరిల్లుతూ ఉండాలి. నిశ్చయముగా మానవుని, ఆ వ్యక్తి చేసిన పుణ్య కార్యముల వలనే అల్లాహ్ తాలా అతనికి ఈ విధముగా మార్గదర్శనం చేశాడు.

మరల గేంబీయకు చెందిన అమీర్ గారు ఇలా వ్రాసారు: అక్కడ సిస్టర్ ఫాటూ సాహెబా అనే మహిళ గలదు. ఆమేకు సుమారు 60 సంవత్సరాల వయస్సు గలదు. వారు ఇలా తెలిపారు. మా ప్రాంతానికి ఇస్లామీయ బృందం ఒకటి వచ్చింది. వారు అహ్మదియ్య జమఅత్‌ను గూర్చి చెడుగా మాట్లాడుతూ వారు అవిశ్వాసులని, వారు ఎన్నడు స్వర్గంలోకి ప్రవేశించరని, వారితో ఎలాంటి ఇచ్చిపుచ్చుకునే సంబంధాలను పెట్టుకోకూడదని తెలిపారు. గ్రామానికి చెందిన అనేక మంది వారి మాటలను నమ్మారు. మరల ఈ మహిళ ఇలా తెలిపారు. కాని నేను వారి మాటలకు ఆందోళన చెందసాగాను. కావున నేను మార్గదర్శనం కోసం అల్లాహ్ తాలాతో దుఆ చేయసాగాను. కొన్ని రోజుల తరువాత వారు ఒక కలను చూశారు. అందులో ఆ ఇస్లామీయ బృంద సభ్యుల కన్నులు నక్షత్రాల వలే మెరుస్తున్నాయి. పైగా వారి చేతిలో ఖుర్ఆన్ మజీద్ కూడ ఉన్నది. కాని వారు మాత్రం తమకు ఖుర్ఆన్ మజీద్ పదాల వరుసలు కనిపించడం లేదని ఫిర్యాదు చేస్తున్నారు. అల్లాహ్ తాలా వారిని అంధులను చేశాడని, అలా వారి జీవనోపాధి చేజారిపోయిందని, వారు అవమానింప బడి నాశనమైపోయారని అరవడం ప్రారంభించారు. మరల వారు ఇలా తెలిపారు. నేను ఆ కలలోనే చూసిన మరో విషయమేమనగా ఆ బృంద సభ్యులు అహ్మదియ్య జమాఅత్ ఖలీఫాగారి చేతిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు కాని వారు పట్టుకోలేక పోతున్నారు. అంతేగాకా ఆ బృంద సభ్యులు అహ్మదియ్యత్ నిశ్చయముగా సత్యమైనదే కాని మేము దానిని స్వీకరించినచో మా శిష్యులు మా నుండి దూరమవుతారు అని కూడ వారు వాపోతున్నారు. మొత్తానికి ఆ మహిళ తమ కుటుంబ సభ్యులకు ఆ కలను గూర్చి ఉదయం వేళ చెప్పింది. సాధారణముగా ఆఫ్రికన్ ప్రజలలో ఆలోచనలు, అర్థం చేసుకునే తెలివి తేటలు తక్కువగా ఉంటాయని అంటూ ఉంటారు. కాని ఆ మహిళ మాత్రం తన కలకు ప్రకాశవంతమైన దృష్టి ఉన్నప్పటికి ఖుర్ఆన్ మజీద్ పదాలు కనిపించకపోవడాన్ని వారు పూర్తిగా సత్యం నుండి దూరమై పోయారనే అర్థాన్ని చేశారు. ఇలాంటి విచిత్రమైన సంఘటనల ద్వారా కూడ ప్రజలు

అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తుంటారు. ఇవన్నియు కూడ అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక సహాయ సహకారాలే అని మనకు ఎంతో స్పష్టముగా తెల్పుచున్నాయి.

దక్షణ అమెరికాకు చెందిన దేశాలలో గోయిటా మాలా అనే ఒక దేశం ఉన్నది. ఆ దేశంలోని మన మస్జిద్ ఉన్న ప్రాంతం నుండి 250 కిలో మీటర్ల దూరం మేక్సికో నగర సరిహద్దు ప్రాంతంలో సన్‌మార్‌కోస్ అనే ఒక నగరం ఉన్నది. ఆ నగరానికి చెందిన వేరోనికా అనే పేరు గల ఒక మహిళ ఇలా తెలిపారు. నేను పది సంవత్సరాల క్రితం ఒక కలను చూశాను. ఆ కలలో ఒక వ్యక్తి వచ్చి ఇస్లాం ధర్మము సన్మార్గమును చూపుతుందని తెలిపారు.

ఆ తరువాత ఖుర్‌ఆన్ మజీద్‌ను చదవని ఆ వ్యక్తి అడుగగా అందుకు నేను నాకు ఖుర్‌ఆన్ చదవడం రాదు అని అన్నాను. అప్పుడు ఆ వ్యక్తి నీకు ఖుర్‌ఆన్ చదవడం వచ్చు అని అన్నారు. ఉదయం కాగానే ఆ మహిళ తన భర్తకు మరియు తండ్రికి ఆ కలను గూర్చి తెలుపగా, అందుకు వారు ఇస్లాం సన్మార్గమును చూపు ధర్మము కాదని, అది కేవలం ఉగ్రవాదంను నేర్పు ధర్మమని నచ్చజెప్పారు. వీరందరు క్రైస్తవులు. కాని ఆ మహిళ మరల ఇలా తెలిపారు. ఆ సమాధానం నా మనస్సుకు సంతృప్తిని కల్గించలేదు. నేను ఇంటర్నేట్ ద్వారా ఇస్లాంను గూర్చి తెలుసుకోవడానికి ప్రయత్నించాను. అలా ఇస్లాంను గూర్చి ఆమే తెలుసుకోవడం ప్రారంభించింది. ఒకరోజు ఆమే వీధిలో నడుస్తుండగా ఒక ముసుగు ధరించిన మహిళ ఆమే కనిపించింది. మొత్తానికి ఆ ముసుగును చూసిన తరువాత ఆమే ఎవరు? ఆమే ఎందుకు ఇలాంటి వస్త్రాన్ని ధరించింది? అని తెలుసుకోవాలని భావించింది. ఈ క్రమంలోనే ఆమేను కలువగా తాను ముస్లిం మహిళనని, అందుకే ఈ ముసుగు వస్త్రాన్ని ధరించానని సమాధానం ఇచ్చింది. అలా వారితో సంప్రదింపులు జరిపింది. ఆ మహిళ కూడ ఇస్లాంను గూర్చి వివరముగా తెలుపసాగింది. ఆ మహిళ అహ్మది మహిళ. మరల వారు ఇలా తెలిపారు. నేను ఆ ముస్లిం మహిళ మాటలను విని, ఇస్లాం బోధనలను విని బైఅత్ చేశాను. కాని కుటుంబ సభ్యులు అందుకు సుముఖముగా లేకుండిరి. ఏదో ఒక అభ్యంతరాన్ని తెలిపేవారు. వారి అభ్యంతారాలకు నేను సమాధానం ఇవ్వలేక పోయాను. అందుకని వారు ఆ ముస్లిం మహిళను తమ ఇంటికి రమ్మని ఆహ్వానించింది. బంధువులను ప్రోగు చేస్తాను. మీరు ఆ అభ్యంతరాలకు సమాధానాలు ఇవ్వండి అని అన్నారు. ఈ క్రమంలో చాలా ప్రచార సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఆ మహిళ కేవలం బైఅత్ చేయడమే గాకుండా ఇస్లాం సందేశాన్ని వారి కుటుంబ సభ్యులు మరియు బంధువు మిత్రులకు అందించ సాగారు. మిత్రులను ప్రోగు చేసేవారు. వారి కోసం అల్పహారాన్ని ఏర్పాటు చేసేది. ఆ మహిళ కుమారుడు న్యాయశాస్త్రాన్ని చదువుచున్నాడు. యూనివర్సిటీలో చివరి సంవత్సరం. అతడు కూడ బైఅత్ చేశాడు. వారికి ఎంతటి ఉత్సాహం ఉండేదనగా ఇంటర్నేట్ ద్వారనే వారే స్వయముగా ఖుర్‌ఆన్ కరీంను చదవడం నేర్చుకున్నారు. చాలా సూరాహ్‌లను కంఠస్తం చేశాడు. ఆడియో వింటూ అరబిరాదు కావున పూర్తి ఖుర్‌ఆన్‌ను రోమన్ అరబిలో లిఖించింది. అమీర్ గారు ఇలా తెలిపారు: నేను పర్యటను వెళ్ళినప్పుడు వారి వద్ద ఒక నోట్ బుక్‌ను చూశాను. ఖుర్‌ఆన్ కరీం మొత్తాన్ని వారు చేతితో వ్రాసుకున్నారు. ప్రస్తుతం వారు అరబి కూడ నేర్చుకుంటున్నారు. అరబిలో వ్రాస్తున్నారు. అల్లాహ్ తాలా ఈ విధముగా సహృధయులను జమాఅత్ చేర్పించడమే గాకుండా నేడు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాలను నెరవేరుస్తున్నాడు.

ఇండోనేషియా కూడ మరొక సుదూర దేశం. అక్కడ ఒక నవయువకుడికి ప్రచారం చేయడం జరిగింది. అతడు వెంటనే బైఅత్ చేశాడు. ఆ గ్రామానికి చెందిన సదర్ జమాఅత్ నూర్ గారు ఇలా తెలిపారు. ఆ వ్యక్తి వెళ్ళడానికి ముందు నేను అతనికి కొన్ని పుస్తకాలను ఇచ్చాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఫోటో ఉన్నటు వంటి బ్రౌసర్ కూడ ఇచ్చాను. ఆ నవ యువకుడు ఇంటికి చేరుకున్న తరువాత అతని తండ్రి ఒక బ్రౌసర్‌ను చూసి ఇందులో ఉన్న వ్యక్తి ఎవరు? అని అడిగాడు. అందుకు ఆ యువకుడు వీరు ఇమాం మహ్ది గారు, నిన్న నేను ఒక కల చూశాను. అందులో ఇమాం మహ్దిగారు మనం ఇంటికి వస్తున్నారు. అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి కొంత అవగాహన ముందు నుండే ఉన్నందున నేను వెంటనే బైఅత్ చేశాను అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు అతని తండ్రి అలాగైనచో నేను కూడ బైఅత్ చేస్తాను అని అన్నాడు. అలా అల్లాహ్ తాలా జమాఅత్‌లో చేర్చుతున్నాడు.

బూకీనా ఫాసు మోఅల్లిమ్ జీలా కరీం గారు ఇలా తెలిపారు: మా ప్రాంతంలో హమీద్ గారు అనే ఒక వ్యక్తి ఉండేవారు. వారు క్రమం తప్పకుండా రేడియో వినేవారు. జమాఅత్ పట్ల సానుభూతిని కల్గియుండేవారు. కొన్ని సందర్భాలలో చందా కూడ ఇచ్చేవారు. కొన్ని సందర్భాలలో క్రమం తప్పకుండా చందా పంపేవారు. కాని వారిని బైఅత్ చేయమని కోరగా ఏదో ఒక కారణంతో దాటవేసేవారు. చందా ఆమ్ కాకుండా బహుశా తహ్‌రీకే జదీద్ మరియు వఖ్ఫే జదీద్ చందా ఇచ్చేవారు కావచ్చును. లేదా ఇతర శాఖలో చందా చెల్లించ ఉండవచ్చును లేదా సద్కాగా ఇచ్చేవారు కావచ్చును. మొత్తానికి వారు జమాఅత్‌కు చందా ఇచ్చేవారు. ఆర్థిక పరంగా త్యాగానికి సిద్ధముగా ఉండేవారు. ఘూనాలో కూడ నేను అక్కడ ఉన్న రోజులలో చూశాను. చాలా మంది భూస్వాములు తమ జకాత్ నగదును చెల్లించేవారు. తమ మౌల్వీలకు ఇచ్చినచో వారే వెనుకవేసుకుంటారని, కాని జమాఅత్ అహ్మదియ్య వారు దానిని సరైన చోట ఖర్చుచేస్తారని ఇచ్చేవారు. మొత్తానికి ఇలాంటి వారు కూడ అక్కడ ఉన్నారు. ఒకరోజు హామీద్ గారు ఒక కలను చూశారు. ఒక ఇజ్తిమా కొనసాగుతుంది. ప్రజలు నాలుగు గోడల మధ్యలో ఉన్నారు. కొందరు నాలుగు గోడల అవతల ఉన్నారు. మరల ఇలా తెలిపారు. ఆ నాలుగు గోడల మధ్యలో కేవలం అహ్మదియ్యులు ఉన్నారు. అప్పుడు నేను నేను కూడ అందులోనే ఉన్నాను అని అంటున్నాను. నన్ను కూడ లోనికి తీసుకోండి. అప్పుడు బైఅత్ చేసినవారే ఆ నాలుగు గోడల మధ్యలో ఉంటారు. మీరు ఇంకా బైఅత్ చేయలేదు కావున మీరు బయటనే ఉంటారు అని ఒక శబ్ధం వినబడుతుంది. మొత్తానికి ఆ కల చూసిన మరుసటి రోజే ఆ వ్యక్తి బైఅత్ చేశారు. మానవ ప్రయత్నం వారిని జమాఅత్‌లో చేర్చలేక పోయింది. కాని వారు పుణ్యస్వభావులు. అందుకే అల్లాహ్ తాలా వారిని వృధా కానివ్వలేదు. అల్లాహ్ తాలా వారిని వృధా చేయ్యాలని భావించలేదు. అందుకే వారికి ఆ విధముగా మార్గదర్శనం చేశాడు. మాకు ఎందుకు కలలు రావడం లేదు అని ఆరోపణలు చేయువారికి ఈ ఘటన కూడ ఒక సమాధానమే.

ముందుగా తమ అంతరాత్మను పరిశుద్ధం చేసుకోండి, మేధస్సును ఖాళిగా ఉంచుకోండి, దుఆలు చేయండి. అప్పుడు అల్లాహ్ తాలా మార్గదర్శనం చేస్తాడు.

మాలికి చెందిన మరొక మిత్రుడు ముహమ్మద్ కోనే గారు ఉన్నారు. వారు కూడ జమాఅత్ రేడియో కార్యక్రమాలను వినేవారు. జమాఅత్‌కు వ్యతిరేకముగా మాట్లాడే వ్యక్తుల మాటలను కూడ వారు వినేవారు. ఆ తరువాత వారు ఓ అల్లాహ్! నాకు సన్మార్గంను చూపుము అని దుఆ చేశారు. ఆ తరువాత మరల వారు ఇలా తెలిపారు: నేను కలలో ఒక వ్యక్తిని చూశాను. మహాత్ముడు. ఆ మహాత్ముడు నాతో ప్రతి వ్యక్తి అహ్మదియ్యత్‌ను స్వీకరించును, ఇప్పుడే గాని, తరువాత గాని అని అన్నారు. ఇది అల్లాహ్ యొక్క నేటి శక్తి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తాలా వాగ్దానం చేశాడు. హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారు తెల్పినట్లుగా అహ్మదియ్య ఖిలాఫత్ శాశ్వతమైన అనుగ్రహం. ఆ అనుగ్రహం ద్వారానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి లక్ష్యాలు పూర్తి గావించబడుతాయి. మొత్తానికి వారు ఈ కలను చూసి బైఅత్ చేశారు.

మరల ఘని బసావూ కు చెందిన ఒక ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు: ఉస్మాన్ సాహెబ్ గారు మన నూతన అహ్మదీయులు. (వారి ఘటన ఇలా గలదు) వారి బంధువులలో అధికులు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నారనే విషయం వారికి తెలిసింది. వారు కొంత మంది మౌల్వీలను ప్రోగుచేసి ఆ ప్రాంతానికి తీసుకవచ్చారు. తద్వారా జమాఅత్‌ను వ్యతిరేకించ వచ్చునని భావించారు. అందుకు మన మౌల్వీగారు మీరు తప్పకుండా వ్యతిరేకించండి. మిమ్ములను ఎవరు అడ్డుకోరు. కాని ముందుగా మా సందేశాన్ని ఒక్కసారి వినండి. మా మాటను వినండి. ఆ తరువాత మీరు ఆధారాలను చూపుతూ ఖచ్చితముగా వ్యతిరేకించండి అని అన్నారు. అందుకు మౌల్వీలు సందేశాన్ని వినడాన్ని కూడ తిరస్కరించారు. కాని ఉస్మాన్ గారు మాత్రం ఆ నిబంధనను అంగీకరించారు. ఆపై జమాఅత్ సందేశాన్ని వినడానికి వచ్చారు. వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ గూర్చి తెలుపడం జరిగింది. వారు జుమా రోజు వచ్చారు. ఆ రోజు అక్కడ ఎంటిఏ ద్వారా ప్రజలు నా జుమా ప్రసంగాన్ని వింటున్నారు. కావున మన మౌల్వీ గారు, ఒకవేళ మీ వద్ద సమయం ఉన్నచో కొద్ది సేపు మీరు కూడ జుమా ప్రసంగాన్ని వినండి అని అన్నారు. అందుకు ఉస్మాన్ గారు మంచిది నేను కూడ కొంత సమయం వరకు జుమా ప్రసంగాన్ని వింటాను అని అన్నారు. కాని జుమా ప్రసంగాన్ని వినడంలో లీనమైనందున వారికి ఎంత సమయం గడిచింది అనే విషయం అర్థం కాలేదు. పూర్తి జుమా ప్రసంగాన్ని విన్నారు. ఆ తరువాత ఇలా అన్నారు: నేను విన్న దాని ప్రకారం అహ్మదియ్య జమాఅత్ వారు అవిశ్వాసులు కారు. ఎందుకనగా మీ ఖలీఫా గారు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరుల జీవిత చరిత్రను ప్రస్తావించుతున్నారు. ఏ అవిశ్వాస సమాజం కూడ ఇలాంటి పని చేయదు. ఆ తరువాత నుండి వారు జమాఅత్ వ్యతిరేక కార్యకలాపాలను వదిలి

వేశారు. ఆ తరువాత కొన్ని రోజులకు వారు తమ కుటుంబ సభ్యులందరితో కలసి జమాఅత్‌లో చేరినారు. కేవలం జమాఅత్‌లో చేరడమే గాకుండా వారు ప్రచారం కూడ చేస్తున్నారు. క్రమం తప్పకుండా వారు తమ చందాలను చెల్లిస్తున్నారు. ఇది కూడ జుమా ప్రసంగాల ప్రభావం. అల్లాహ్ తాలా ఈ ప్రభావాన్ని ఖలీఫాల జుమా ప్రసంగాలలో కల్పించాడు.

కోంగో కోనిషాసాకు చెందిన ప్రాంతీయ మిష్నరీ గారు ఈ విధముగా వ్రాసారు: వారి ప్రాంతంలో ఒక ప్రచార బృందం ద్వారా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. అహ్మదీయేతరులు ఒక ప్రణాళిక బద్ధముగా జమాఅత్‌ను వ్యతిరేకించడం ప్రారంభించారు. మూడు నెలల తరువాత ఒక రోజు ఆ వ్యతిరేకులలో నుండి ఒక వ్యక్తి ఉస్మాన్ గారు మిషన్ హౌజ్‌ను సంప్రదించి, తాను తన కుటుంబ సభ్యులతో సహా జమాఅత్‌లో చేరడానికి సిద్ధముగా ఉన్నట్లు తెలిపారు. అందుకు కారణం అడుగగా వారు ఇలా సమాధానం ఇచ్చారు. ఒక రోజు నా భార్య శాటిలైట్ చానల్‌ను చూస్తుండగా అందులో మీ చానల్ ఎంటిఏ కనిపించింది. నేను అహ్మదియ్యత్‌ను వ్యతిరేకిస్తున్న విషయం నా భార్యకు తెలుసుకావున నన్ను పిలిచింది. నేను అసభ్య పదజాలాన్ని వాడుతుండగా నా భార్య నాతో ముందుగా మీరు ఈ కార్యక్రమాన్ని పూర్తిగా వినండి ఆ తరువాత మాట్లాడండి అని అన్నది. ఆ సమయంలో కూడ ఎంటిఏలో నా జుమా ప్రసంగం ప్రసారమవుతుంది. మరల ఇలా తెలిపారు. జుమా ప్రసంగాన్ని విన్న తరువాత నాకు నమ్మకం కల్గింది. ఈ రోజు నేను విన్నది నిజమైన ఇస్లాం యొక్క బోధనలు. ఖలీఫా ప్రసంగం విన్న తరువాత జమాఅత్ యొక్క సత్యతపై నా అనుమానాలన్ని దూరమైపోయాయి.

ఇది నా వ్యక్తిత్వానికి సంబంధించిన మహత్యమే కాదు. కేవలం అల్లాహ్ తాలా ఖిలాఫత్ ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మిషన్‌ను తన వాగ్దానం మేరకు పూర్తి చేస్తున్నాడు. ఇది అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం. ఆ అనుగ్రహపు ప్రకటన ఇది.

గని బసావూకు చెందిన ముబల్లిఘ్ ఇంచార్జ్ ఇలా వ్రాసారు: మేము ఒక గ్రామంలో ప్రచారం చేశాము. అధికులు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. నాలుగు కుటుంబాలు అహ్మదియ్యత్‌ను స్వీకరించడానికి నిరాకరించాయి. ఆ తరువాత మా టీం ఆ గ్రామంలో ఎంటిఏ ఇన్‌స్టాల్ చేయడానికి వెళ్ళినప్పుడు అక్కడి మన మౌఅల్లిమ్ గారు నిరాకరించిన ఆ నాలుగు కుటుంబాలను కూడ మస్జిద్‌కు పిలిపించారు. ఆపై వారితో మీరు మా ముస్లిం చానల్‌ను చూడండి. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మరియు వర్తమాన ఖలీఫా గారి రూపాలను కూడ చూడవచ్చును అని అన్నారు. మరల వారు ఇలా తెలిపారు. మొత్తానికి ఇన్‌స్టాలేషన్ పూర్తి అయింది. నమాజ్ తరువాత మరల టీవి ఆన్ చేయగా ఆ సమయంలో నా జుమా ప్రసంగం కొనసాగుతున్నది. అహ్మదీయేతర కుటుంబాలు కూడ జుమా ప్రసంగాన్ని చాలా శ్రద్ధగా విన్నారు. నన్ను చూస్తూనే ఉండిపోయారు. ప్రసంగం ఆంగ్ల భాషలో ప్రసారం అవుతున్నందున మన మౌల్వీగారు వారితో నేను మీ కోసం అనువాదం చేస్తాను అని అన్నారు. అందుకు వారు మాకు అర్థం కావడం లేదు కాని మేము దేవుని ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాము. ప్రసంగిస్తున్న వ్యక్తి అబద్ధాన్ని చెప్పడం లేదు. ఒకవేళ వీరే అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా గారైనచో జమాఅత్ ఎన్నడు అసత్య జమాఅత్‌కాదు అని వ్యక్తపరిచి ఆ తరువాత అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నట్లుగా ప్రకటించారు.

మాలి దేశం నుండి మన మౌల్వీగారు ఇలా వ్రాసారు. ఒక వ్యక్తి మన మిషన్ హౌజ్‌కు వచ్చాడు. ఆపై తాను క్రమం తప్పకుండా మన రేడియో కార్యక్రమాలను వింటున్నట్లుగా తెల్పి బైఅత్ చేయు ఆకాంక్షను వ్యక్తపరిచాడు. ఆ తరువాత ఆ వ్యక్తి బైఅత్ ఫారంను పూర్తి చేశాడు. ఈ వ్యక్తి చదువుకున్నవారు. అందుకే వారు మీ వద్ద ఏమైన ఫ్రెంచ్ లిటరేచర్ ఉన్నచో వాటిని నాకు ఇవ్వండి. నేను దాని నుండి ప్రయోజనం పొందుతాను ఆపై నా మిత్రులకు కూడ ఇస్తాను అని అన్నారు. అందుకు మౌల్వీగారు వివిధ రకాల లెక్చర్‌లు ఉన్నటు వంటి పుస్తకాన్ని ఇచ్చారు. అందులో శాంతిని నెలకొల్పడం గూర్చి నా లెక్చర్‌లు గలవు. వరల్డ్ క్రైసెస్ అండ్ పాత్‌వే టూ పీస్ అనే పుస్తకాన్ని ఫ్రెంచ్ భాషలో ఉన్నదానిని వారు ఇచ్చారు. అప్పుడు వారు ఆ పుస్తకాన్ని అక్కడే తెరిచి చూశారు. వారు నా ఫోటోను చూడగానే ఏడవడం ప్రారంభించారు. ఆ తరువాత వారు ఇలా తెలిపారు. నేను గతంలో గాబూన్‌లో ఉండేవాడిని. దేవునితో ఎల్లప్పుడు సన్మార్గంను చూపమని దుఆ చేసేవాడిని. ఆ సమయంలో నేను అనేక సార్లు ఖలీఫతుల్ మసీహ్‌ను కలలో చూసేవాడిని. కాని ఈ వ్యక్తి ఎవరు? అనే విషయం నాకు తెలిసేది కాదు. కాని నేడు నాకు అర్థమైంది. నా దుఆలు అంగీకరించబడ్డాయి అని అర్థమైంది. అల్లాహ్ తాలా నాకు ఇలా మార్గదర్శకం చేశాడు.

అరబ్‌కు చెందిన ఒక మహిళ నస్మా గారు ఉన్నారు. వారు ఇలా తెలిపారు. బైఅత్ చేయడానికి రెండు సంవత్సరాల ముందు నేను మొదటి సారిగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఫోటోను చూశాను. అప్పుడు ఆ ఫోటోను ఉద్దేశించి ఇలా విన్నవించుకున్నాను. వారు అరబ్‌కు చెందిన వారు కావున ఫోటోను ఉద్దేశించి ఇలా అడిగారు. గతంలో జరిగిన విషయాన్ని గూర్చి తెల్పుచున్నారు. మీరు ఒక బాలుడిని గూర్చి చెప్పారు. ఆ బాలుడు వంకర టింకరగా లైనులు గీశాడు. ఆపై ఇలా వ్రాసాడు. హుజూర్ నాకు మీరంటే చాలా ఇష్టం. మరల ఆమే ఇలా తెలిపారు. పిల్లలు అబద్ధం ఆడరు. నా మనస్సును ఈ విషయం చాలా ప్రభావితం చేసింది. అలా వారు బైఅత్ చేశారు. మొత్తానికి వారు ఇలా తెలిపారు. కాని నేనుకొంత కాలం తరువాత నేను ఫోటోను చూశాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఉద్దేశించి ఇలా అడిగాను. మీ రూపురేఖలు మరియు హవభావాలు మీరు పుణ్యాత్ములని తెలుస్తుంది. మీరు అబద్ధం ఆడరని అర్థమవుతుంది. అయినా కూడ మీరు దేవుని అవతారులనే అనే విషయాన్ని బలపర్చడానికి సిద్ధముగా లేకుండా పోతున్నాను. మరల ఇలా అన్నారు. నేను చాలా పుస్తకాలను చదివాను. ఆ తరువాత రెండు సంవత్సరాలకు 2016 ప్రారంభంలో వారు బైఅత్ చేశారు. అయినా కూడ వారి మనస్సులో ఖిలాఫత్‌ను గూర్చి కొంత అనుమానం ఉండేది. నా మనస్సులో ఉన్న షైతాన్ నాతో ఇలా అనేది. ఖిలాఫత్ ప్రకటన చేయువారికి నేను ఎలా నా జీవితాన్ని అదుపు చేయు బాధ్యతలు ఇవ్వగలను. అలాంటి వ్యక్తికి నేను ఎందుకు లెటర్ వ్రాయాలి?. నా పరిస్థితులను గూర్చి ఎందుకు చెప్పాలి?. ఖిలాఫత్ వలన ఎలాంటి ప్రయోజనం కల్గుతుంది?. మరల ఇలా అన్నారు. కాని ఈ నా అనుమానం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి పుస్తకాలు “ ఖిలాఫతే రాషిదా” మరియు “ నిజామే ఖిలాఫత్ మరియు ఇతాత్ ” ను చదవడం వలన దూరమైంది. నాకు అన్ని విషయాలను గూర్చి తెలిసింది. ఆ తరువాత నేను లేఖ వ్రాసాను. మీ నుండి నాకు వచ్చిన సమాధానంతో నాలో మిగిలి ఉన్న అనుమానాలన్నియు పూర్తిగా దూరమైపోయాయి. ఆ తరువాత ఖిలాఫత్ వ్యవస్థ కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అడుగుజాడలోనే నడుస్తుందని అర్థమైంది. మరల వారు ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా మనస్సులో పుట్టించే అభిమానంను చాలా బలంగా పుట్టిస్తాడు. కాని అందుకు కారణం మనకు సరిగా తెలియనే తెలియదు. మరల ఇలా తెలిపారు. అందుకే అహ్మదీయులు అధికముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పట్ల అభిమానంను వారి ఖలీఫాల పట్ల గల అభిమానంను ప్రదర్శిస్తుంటారు. ప్రత్యేకించి మీ పట్ల పిల్లల వలే అభిమానిస్తుంటారు. బైఅత్ చేయడానికి ముందు మాకు ఇలాంటి అభిమానంను గూర్చి ఏ మాత్రం తెలియదు.

నైజీరియా నుండి సర్‌కట్ మిష్నరీ గారు ఈ విధముగా తెలిపారు: ప్రశ్నోత్తరాల ఒక సమావేశంలో ప్రజల మధ్య చర్చలు జరుగుతున్న సమయంలో పిల్లలను వారి తండ్రిని అనుసరించిన పేరుతో పిలిచే బదులుగా వారి తాత ముత్తాతల నుండి వస్తున్న కుటుంబం పేరుతో పిలువవచ్చును కదా! అని అడిగారు. అందుకు వారికి పవిత్ర ఖుర్ఆన్ బోధనల దృష్ట్యా పిల్లలను వారి తండ్రి, తాతల పేరుతోనే పిలువండి అని గలదు అని సమాధానం ఇవ్వడం జరిగింది. అందుకు కొందరు ప్రత్యేకముగా అహ్మదీయేతరులు మరియు నూతన అహ్మదీయులు ఈ సమాధానంతో సంతృప్తి చెందలేదు. కాని ఆ చర్చ జరిగిన రెండు రోజుల తరువాత మీరు జుమా ప్రసంగంలో అనుచరుల జీవిత చరిత్రలో భాగంగా హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి ను గూర్చిన ఘటనలు తెలిపారు. ఆ క్రమంలోనే మీరు ఇలా తెలిపారు. అనగా అరబ్‌లు జైద్ రజిను జైద్ బిన్ ముహమ్మద్ అని పిలువడం ప్రారంభించారు. కాని అంతలోనే అల్లాహ్ తాలా యొక్క ఆదేశం అనగా వారిని వారి తండ్రి పేరుతోనే పిలువండి అని అవతరించింది. ఈ జుమా ప్రసంగాన్ని విన్న తరువాత జమాఅత్ సభ్యులందరు మరియు ఇతరులు కూడ సంతోషించారు. రెండు రోజుల క్రితం ఈ ఆంశంపై చర్చ జరిగింది.కాని ఖలీఫా గారు మాకు ఈ విషయంలో మార్గదర్శకం చేశారని భావించారు. కొందరు మాత్రం ఈ రెండు రోజుల కాల వ్యవధిలో ముబల్లిఘ్ గారు బహుశా వర్తమాన ఖలీఫా గారికి ఈ విషయాన్ని చేరవేయవచ్చును. అందుకే ఖలీఫా గారు ఈ ఆంశాన్ని ప్రస్తావించారు కావచ్చును అని కొందరు భావించారు. కాని ముబల్లిఘ్ గారు నేను ఎవరికి ఏమి చెప్పలేదు అని సమాధానం ఇచ్చారు. మరల వారు ఇలా తెలిపారు: మన అల్లాహ్ తాలా స్వయముగా మా ప్రశ్నకు సమాధాన్ని స్వయముగా ఇప్పించాడు అని సంతోషించాము. ఈ సంతోషంలోనే జమాఅత్‌కు చెందిన ఒక వ్యక్తి, ధనవంతుడు మహిళలు ఖిలాఫత్ శుభముల నుండి

దూరం కాకూడదని ఎంటిఏ వినడానికి చాలా పెద్ద టీవిని కొనుగోలు చేసి మస్జిద్‌లోని మహిళల ప్రాంగణంలో అమర్చినాడు. మరల ఇలా తెలిపారు. ఖిలాఫత్ మనస్సును హత్తుకుంటుంది.

నేడు ఈ సుదూర ప్రాంతాలలో ఉన్న వివిధ దేశాలకు చెందిన అనేక జాతులకు చెందిన, వంశాలకు చెందిన అహ్మదీయులు ఉన్నారు. వారిలో ఖిలాఫత్ తో ఈ అనుబంధాన్ని ఎవరు పుట్టించారు?. నిశ్చయముగా ఇది అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలతోనే జరుగుతుంది. లేనిచో మానవుని ఆలోచనలు వీటిని అర్థం కూడ చేసుకోలేవు.

మరల నార్వేకు చెందిన మరొక మహిళ బురీఫాన్ సాహెబా గారు ఇలా తెలిపారు: ప్రతి స్వచ్ఛమైన అహ్మదీయులు మా ప్రియతమ హుజూర్ మా మనస్సులో మా కన్నులలో కదలాడుతుంటాడు అని చెప్పుకుంటారు. మేము వారి కోసం దుఆలు చేస్తాము. ఈ ప్రపంచంలో మాకు మా హుజూర్ కాకుండా మరెవరు కూడ మా బాధలను , సమస్యలను తీర్చువారు లేరు. మమ్ములను సంతోషపర్చుటకు, మా భారాన్ని పంచుకొనుటకు మార్గాలను ఆలోచిస్తుంటారు.

మీరు జుమా ప్రసంగాలలో అనుచరులు ఏ విధముగా బాణాలకు అడ్డుపడుతూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుకున్నారో, శత్రువుల దాడులను ఎంత ధీటుగా ఎదుర్కొనారో తెలిపారు. ఆ దృశ్యాన్ని ఊహించుకున్నందున నా కన్నుల నుండి కన్నీరు కారసాగింది. అలాంటి సందర్భములో నేను ఉన్నచో ఏమి చేసేదానిని అని ఆలోచించసాగాను. ఈమే అరబ్ మహిళ. నేను అలా నిలకడగానే ఉండేదానినా?. మరల నేను చేయు దుఆ ఏమిటనగా ఆ అనుచరుల వలే వర్తమాన ఖలీఫా మరియు ఖిలాఫత్ కొరకు మా మనస్సులను, మా ధనాన్ని, మా సంతానాన్ని త్యాగం చేస్తూ ఖిలాఫత్‌ను కాపాడు భాగ్యాన్ని మాకు అనుగ్రహించుము. మీకు ఉన్నటు వంటి బాధలు, బాధ్యతల సంఖ్యకు సమానంగా దైవదూతలు అవతరించి మిమ్ములను తమ రక్షణలో ఉంచుకొనునట్లు తగిన ఏర్పాట్లు అల్లాహ్ తాలా చేయాలని నేను ఎన్నో సంవత్సరాలుగా నమాజ్‌లో దుఆలు చేస్తున్నాను.

ఇది స్వచ్ఛత, విధేయతల అనుబంధం. దీనిని అల్లాహ్ తాలాయే ప్రజల మనస్సులో పుట్టిస్తున్నాడు. ఇన్షా అల్లాహ్ తాలా ఖియామత్ వరకు అల్లాహ్ తాలా ఈ స్వచ్ఛత మరియు విధేయతలో ప్రగతి సాధించు వారిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ అనుగ్రహిస్తూ ఉండుగాకా!. ఖిలాఫతే అహ్మదియ్యకు అందించు గాకా!. ప్రపంచీకులు ఈ అంశాన్ని అర్థం చేసుకోలేరు.

జర్మనీలో ఒక అరబ్ వ్యక్తి బైఅత్ చేశాడు. అతనికి తెలిసిన ఒక వ్యక్తి వారిని నీవు ఖాదియానియ్యత్‌ను స్వీకరించావా? అని అడిగాడు. అందుకు ఆ నూతన అహ్మదీయుడు నేను అరబ్ దేశస్తుడిని. ఇక్కడ మీరు 100 మంది అరబ్‌లు ఉన్నారు. మీరు ఏ విషయంలో కూడ ఏకాభిప్రాయానికి రారు. అహ్మదియ్య జమాఅత్‌కు ఒక ఇమాం ఉన్నాడు. వారి ఆదేశం మేరకు జమాఅత్ సభ్యులు నిలుచుంటారు, కూర్చుంటారు. అందుకే వారి పనిలో శుభములు గలవు అని సమాధానం ఇచ్చి. నేను వారిని వీడి మీతో కలిసి ఉండడానికి మీలో ఎలాంటి ప్రత్యేకతలు ఉన్నాయి? ఇప్పుడు చెప్పు అని ప్రశ్నించారు.

కావున ఖిలాఫత్ తో ప్రతి అహ్మదీయుడు ముడిపడి ఉన్నంత కాలం అతడు అల్లాహ్ తాలా అనుగ్రహానికి వారసులు అవుతారు. ఇందుకోసం మనం మన నడవడికను దేవుని బోధనల అనుసారంగా మార్చుకోవాలి. అప్పుడు ఈ అనుగ్రహం ప్రయోజనాన్ని చేకూర్చుతుంది. ఇదే అల్లాహ్ తాలా యొక్క వాగ్దానం. విశ్వసించిన వారు విశ్వాసంతో పాటు అల్లాహ్ తాలా తెల్పిన విధానాలకు అనుగుణముగా ఆచరణలు ఆచరించినచో అప్పుడే వారు ఖిలాఫత్ యొక్క శుభముల నుండి ప్రయోజనాలను పొందుతారు.

అనగా మనం అల్లాహ్ తాలాను సంపూర్ణ స్థాయిలో విశ్వసించుతూ అతని ప్రార్థనల హక్కును చెల్లించాలి. మన ప్రతి పని అల్లాహ్ తాలా ప్రీతిని అన్వేషించు నట్లుగా ఉండాలి. అప్పుడు మనం ప్రయోజనాన్ని పొందగలము. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇలా తెలిపారు: " పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా విశ్వాసంతో పాటు సత్కార్యములను గూర్చి కూడ ప్రస్తావించాడు. సత్కార్యములనగా ఒక ఆవగింజంత కూడ సంకల్ప కల్తి ఉండకూడదు." మరల వారు ఇలా తెలిపారు: " ఒకవేళ కుటుంబ సభ్యులందరిలో ఒక్కరైన సత్కార్యములను ఆచరించువారు ఉన్నచో ఆ కుటుంబమే కాపాడబడుతుంది. కావున మీలో సత్కార్యపు ఆచరణలు మీలో లేనంత వరకు కేవలం మీరు విశ్వసించినంత మాత్రంన ఎలాంటి ప్రయోజనం ఉండదు." (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 274-275)

కావున ఏ సమయంలో కూడ షైతాన్ మనపై దాడి చేయకుండా మనలను మనం జాగురత పడుతూనే ఉండాలి. అల్లాహ్ తాలా మన తాత ముత్తాలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు భాగ్యమును కల్పించాడు. లేదా మనకు ఆ భాగ్యమును కల్పించాడు. ఇది అతని ఉపకారం మాత్రమే. ఈ ఉపకారపు అనుగ్రహాన్ని నిరంతరం పొందుటకు మనం మన విశ్వాసాన్ని కూడ క్రమేణా పెంచుకుంటూ పోవాలి. మన విశ్వాసంపై దృష్టిని కేంద్రీకరించుకోవాలి. తద్వారా మనలో ప్రతి ఒక్కరు అట్టి అనుగ్రహం నుండి భాగములను పొందువారము కావాలి. దీనిని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులు చేశారు. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానాలు చేశాడు. అనగా ఖిలాఫత్ వ్యవస్థ.

మొత్తానికి ఖిలాఫత్‌తో మనం ఏ స్థాయి మేరకు అనుబంధాన్ని ఏర్పర్చు కున్నాము అని మనలను మనమే పరిక్షించుకోవలసిన అవసరం ఉన్నది. అప్పుడే మనం అల్లాహ్ తాలా యొక్క ఏకేశ్వరత్వంను ఐక్యతతో ప్రపంచంలో సుస్థిర పర్చగలము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు మరొక చోట ఇలా తెలిపారు: " మీకు శుభవార్త. దైవ సన్నిధి పొందడానికి మైదానము ఖాళిగా ఉన్నది. " అనగా అల్లాహ్ తాలా సామిప్యంను పొందు మైదానం ఖాళిగా ఉన్నది. అతని వైపు పరుగెత్తు మైదానం ఖాళిగా ఉన్నది. " ప్రతి జాతి ప్రపంచాన్ని ప్రేమిస్తున్నది. అల్లాహ్ ఇష్టపడు విషయాల వైపు ప్రపంచ దృష్టి లేదు. " అనగా అల్లాహ్ తాలా వైపు పరుగెత్తుకుంటూ వచ్చే శ్రద్ధ ప్రజలకు లేదు. "ఎవరైతే సర్వ శక్తులను ఉపయోగించి ఈ ద్వారములో ప్రవేశించ గోరుదురో " అనగా అల్లాహ్ తాలా వైపు అడుగులు వేయు ద్వారము నుండి ప్రవేశించాలని కోరువారు. " వారు తమ ప్రతిభను చూపి అల్లాహ్ నుండి విశేషమైన బహుమతులు పొందు సమయమిది. దేవుడు మిమ్ములను వ్యర్థముగా వదిలేస్తాడని అనుకోవద్దు. నీవు నిజానికి అల్లాహ్ భూమిలో విత్తిన బీజానివి. ఈ బీజము మొలకెత్తునని, అభివృద్ధి చెందునని, అన్ని వైపులా శాఖోపశాఖలుగా వ్యాపించి ఒక మహా వృక్షముగా రూపొందునని అల్లాహ్ ఉపదేశిస్తున్నాడు. " ( అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 308-309)

మరల వారు ఇలా తెలిపారు. "నేను నా అనుయాయులకు తెల్పుటకు అల్లాహ్ నాకు ఇలా ఉపదేశించాడు. లౌకిక కాంక్ష, ధాంబికము, పిరికితనము లేని సంపూర్ణ విధేయత కల్గిన విశ్వాసము పొందినవారు అల్లాహ్‌కు ప్రీతి పాత్రులు. ఇలాంటి వారి అడుగులు సత్యమైనవని అల్లాహ్ ఉపదేశిస్తున్నాడు. " (అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 309)

ఈ విషయాలన్నింటిని వారు (అ) అల్ వసియ్యత్ సంచికలో పేర్కొన్నారు. ఇందులో ఖిలాఫత్ కొనసాగుతుందనే శుభవార్తను కూడ అందిచారు. కావున వారు (అ) తెల్పిన ఈ అంశాలవైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. అనగా ప్రతి అహ్మదీయుడు ఖిలాఫత్ పట్ల స్వచ్ఛత, విధేయతతో కూడ అనుబంధాన్ని ఏర్పర్చుకోవాలి. ఈ ప్రామాణికానికి చేరుకున్న వారే బైఅత్ హక్కును నెరవేర్చినవారు అవుతారు. ఇది సాధ్యమైనప్పుడే మనం నేడు జరుపుకుంటున్న ఖిలాఫత్ దినోత్సవం హక్కును కూడ చెల్లించిన వారము అవుతాము.

అల్లాహ్ తాలా అందరిని ఖిలాఫత్ తో బైఅత్ హక్కును చెల్లించు వారలను చేయుగాకా!. అల్లాహ్ తాలా అనుగ్రహాలను కూడ పొందువారలను చేయుగాకా!.

ఈ రోజు ఒక ప్రకటన కూడ చేస్తున్నాను. నేటి నుండి ఘూనా వార్షిక సభలు రెండు రోజుల కొరకు ప్రారంభమవుచున్నాయి. 27 మరియు 28వ తేదిలలో బుస్తానే అహ్మదియ్యలో జల్సా కొనసాగుతుంది. ఇవియే గాకుండా వారు దేశం మొత్తం మీద 119 సెంటర్‌లను ఏర్పాటు చేశారు. వాటిలో కూడ 5 పెద్ద సెంటర్‌లు ఉన్నాయి. ఆయా సెంటర్‌ల సంప్రదింపులు ఆడియో మరియు వీడియో ద్వారా కొనసాగుతాయి. ఘూనా జమాఅత్ ఫిబ్రవరి 1921లో ప్రారంభించబడింది. మౌలాన అబ్దుర్రహీం నయ్యర్ రజియల్లాహ్ తాలా అన్హు గారు ఇక్కడ లండన్ నుండి ఘూనాకు చేరుకున్నారు. గత సంవత్సరం ఘూనా వారు తమ 100 సంవత్సరాల కార్యాక్రమాలను నిర్వహించుకోవాలను కున్నారు. కాని కోవిడ్ వలన ఆయా కార్యక్రమాలు నిర్వహించుకోలేక పోయారు. అందుకే వారు 22 మరియు 23వ సంవత్సరాలలో ఆయా కార్యక్రమాలను నిర్వహించుకోవాలని తీర్మానించుకున్నారు. అల్లాహ్ తాలా వారి జల్సాను కూడ అన్ని విధాలుగా విజయవంతం చేయుగాకా!, అహ్మదీయులందరిని విధేయతలో, స్వచ్ఛతలో పెంచును గాకా!.

అదే విధముగా గేంబీయాలో కూడ నేటి నుండి 3 రోజుల జల్సా సాలాన ప్రారంభమవుతుంది. అల్లాహ్ తాలా వారికి కూడ అన్ని విధాల శుభములను కల్గించుగాకా! ఆమీన్.

**(హుజూర్ అన్వర్ పర్యటనల నివేదిక)**

" నిశ్చయముగా వారు ఈ వైభవోపేతమైన ఆధ్యాత్మిక కార్యనిర్వాహణ కోసం దేవుని ద్వారా ప్రత్యేకముగా సృష్టించబడ్డారు. వారి సంభాషణలు మహత్తరముగా, అసాధారణమైనవిగా, వివేకవంతముతో కూడి ఉన్నవి. పెదాలపై మంత్రముగ్ధులను చేయు చిరునవ్వు చిందిస్తుంది. ఫలితముగా వారితో భేటి అయ్యేవారు వారి శిష్యరికం పుచ్చుకుందురు. ఒకవేళ సత్యధర్మము ఏదైన ఉన్నచో అది కేవలం ఇస్లాం అహ్మదియ్య ధర్మమేనని నా హృదయం సాక్షమిస్తున్నది. " (హేటి దేశాధ్యక్షుల వారి ప్రతినిధి, జోసెఫ్ పేయిరీ రిచార్డ్ డుప్లాన్ గారు).

" జమాఅత్ అహ్మదియ్య యొక్క ఇమాం గారితో భేటి అయిన తరువాత వారు ఎంతో ఆధ్యాత్మిక వ్యక్తిత్వం గల వారనే భావన నాలో కల్గింది. ఇతరుల మనోభావాలను, ఉద్రేకములను తెలుసుకునే ప్రావీణ్యత వారికి కలదనుటలో ఎలాంటి సంశయం లేదు. వారు ఇంత పెద్ద జమాఅత్‌కు నాయకులైనప్పటికి వారిలో వినయం అధికముగా గలదు."

(బుద్ధ ధర్మపు అనుచరుడు, ఉపాధ్యాయుడు, నరేష్ షక్య గారు.)

" ఇస్లాం అహ్మదియ్యత్ ఉన్న తరువాత కూడ ముసల్మానులు ఎందుకు తీవ్రవాదులుగా మారుచున్నారు అనే విషయం నాకు విచిత్రముగా గోచరిస్తున్నది. జమాఅత్ అహ్మదియ్య యొక్క ఈ శాంతి సందేశమును నేపాల్ దేశ నలుమూలల వరకు అందించవలసిన అవసరం ఎంతైన గలదు. జమాఅత్ అహ్మదియ్య మానవ జాతికే ఒక ఆదర్శం."

(తత్వవేత్త, సైకాలజీ ప్రొఫేసర్, డాక్టర్ గోవిందా ఉపాధ్యాయేగారు. )

" జల్సా పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిఉన్నవి. సేవలందించే వారికి ఏదో ఒక తెలియని ఆధ్యాత్మిక శక్తి గలదు. దాని ఫలితముగా వారు ఇంతటి భారాన్ని, కష్టాన్ని ఎంతో ఓర్పుతో భరిస్తూ, ఆనందమును అనుభవిస్తూ, తమ విధులను నిర్వహించుటలో దోహదపడుచున్నది. నిశ్చయముగా ఇది ఆధ్యాత్మిక శక్తియే. నేడు జమాఅత్ అహ్మదీయలో కాకుండ మరేక్కడ ఈ దృశ్యం కనిపించదు. హుజూర్ అన్వర్ గారి వైభవమును ఎవరు అంచనా వేయలేరు. హుజూర్ గారితో కరచాలం చేసినచో ఒక ప్రేమ, అభిమానం, ఆత్మస్థైర్యం లభిస్తుంది. హుజూర్ అన్వర్ గారితో భేటి కావడం నేను నమ్మలేని సత్యం. హుజూర్ అన్వర్ ప్రసంగాలు నేటి ప్రపంచ సంక్లిష్ట సమస్యలకు పరిష్కారములు. " (గబర్ థామస్ గారు, ప్రొటెస్ట్ చర్చ్ ఫాస్టరు.)

(జులై 31, 2017. సోమవారం.)

ఈ రోజు కార్యక్రమము ప్రకారం కబాబీర్ (ఫలస్తీన్), గాంబీయా, హేటి, ఫలస్తీన్, కరోషియా, సైపరస్, ఇండోనేషియా, నేపాల్, అమెరికా, హెంగీరీ మరియు దక్షిణ కోరియా నుండి వచ్చిన అతిథులు మరియు బృంధాలు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బెనస్రిహిల్ అజీజ్‌తో భేటి కావడం కోసం సిద్ధంగా ఉన్నారు. ఈ భేటి కార్యక్రమము ఉదయం 11 గంటల 10 నిమిషాలకు ప్రారంభమైనది.

హుజూర్ అన్వర్‌తో కబాబీర్ బృంధపు భేటి.

కబాబీర్ (ఫలస్తీన్) నుండి ఈ సంవత్సరము 57 మందితో కూడిన ఒక బృంధం వచ్చినది. ఈ బృంధంతో హుజూర్ గారి భేటి కార్యక్రమము మహమూద్ ప్రాంగణములో ఏర్పాటు చేయడైనది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ బృంధ సభ్యులందరి క్షేమములు అడిగి తెలుసుకొనిరి. మరియు జల్సా కార్యక్రమాలను గూర్చి చర్చించిరి.

ఒక మహిళ తనను ఇలా పరిచయం చేసుకొనెను: నేను రెండవ సారి జల్సాలో పాల్గొన్నాను. మేమందరము జల్సాలో పాల్గొన్నందుకు మాకు ఎంతో ఆనందముగా ఉంది. జల్సా ఏర్పాట్లన్నియు చాలా భాగున్నాయి. మరల వారిట్లు తెల్పిరి: మా కుటుంబములో నేను ఒక్కరినే అహ్మదియురాలిని, మిగిలిన వారు భయభ్రాంతులకు గురి అవుచున్నారు. వారు అహ్మదీయ్యత్ స్వీకరించుటకు అల్లాహ్ అవకాశం కల్పించవలెనని దుఆ చేయమని కోరుకుంటున్నాను. అందుకు హుజూర్ అన్వర్ గారు ఇలా సమాధానం ఇచ్చిరి. " అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!. "

మరొక మహిళ ఇలా పరిచయం చేసుకొనెను:హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారి ప్రసంగాలు మాకు ఒక నూతన విజ్ఞానాన్ని ప్రసాధించాయి. ప్రసంగాలన్నియు ఎంతో గొప్పగా గలవు. మేము ఎన్నో విషయాలను నేర్చుకున్నాము. మా విజ్ఞానం కూడ పెరిగింది.

మరొక సభ్యుడు ఇలా తెలిపెను: జల్సా సాలాన సమయంలో వర్షం కురిసింది. ఇందుకు ఏదైన ప్రత్యేకత ఉన్నదా? అని అడుగగా, హుజూర్ అన్వర్ గారు " వర్షం శుభసూచకం, కరుణామయం. వర్షం కురిసిన కూడ జల్సా ఏర్పాట్లన్నియు నిరాటకంగా కొనసాగాయి. వర్షం ఎక్కడ ఆటంకముగా మారలేదు. "

మరొక సభ్యుడు అరబ్ దేశాలలో నేడు ఏర్పడిన క్లిష్ట పరిస్థితులు, వారి మధ్య అంతర్గత యుద్ధాలు, అక్కడ జరుగుతున్న విధ్వాంసంను గూర్చి చర్చిస్తూ, ఈ యుద్ధాలు ఏ విధముగా అంతమొందుతాయని ప్రశ్నించిరి. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారు ఈ విధముగా సమాధానం ఇచ్చిరి: వాస్తవమేమనగా ఏ ఆయుధాలతో వారు యుద్ధాలు చేయుచున్నారో ఆ ఆయుధాలను వారికి దజ్జాల్ శక్తులు అమ్ముచున్నాయి. వాటికి కేవలం ధనమే లక్ష్యం. ఆయుధాలను ఎక్కడ ఉపయోగిస్తున్నారు అనే విషయం వారికి అవసరం లేదు. వారికి కేవలం ధనమును సంపాధించాలనే లక్ష్యము ఒక్కటే గలదు. అందుకే వివేకంతో ఆలోచించండని ముసల్మానులకు నచ్చజెప్పండి. వారు స్వయముగా తమ స్వహస్తాలతోనే తమను తాము నాశనం చేసుకుంటున్నారు. ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దజ్జాల్ శక్తుల నుండి దూరముండమని హితోపదేశం చేశారు. అందుకే ఈ కాలపు ఇమాం మరియు మసీహ్ మౌవూద్‌ను విశ్వసించినప్పుడే దజ్జాల్ మోసాల నుండి రక్షించబడుదురు. ఈ కాలపు ఇమాంను విశ్వసించనందుకే వారు దజ్జాల్ ఒడిలోకి చేరుతున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కబాబీర్ సదర్ ఖుద్ధాముల్ అహ్మదియ్య ( అహ్మదీయ యువకుల నాయకుడిని) ను ఉద్దేశించి ఇలా సలహా ఇచ్చిరి: కబాబీర్ జల్సా కార్యక్రమాలలో, నిర్వాహణ పనులలో యవకులను పాల్గొనునట్లు చేయగలరు. ఒక సదర్ గా యువకులను జల్సా విధులలో భాగస్వాములను చేయడం మీ బాధ్యత. జల్సా పనులలో వారిని చేర్పించాలి. యువకులను మనము ఏవిధముగా జల్సా కార్యక్రమాలలో, పనులలో భాగస్వాములము చేయగలము అనే విషయంపై కబాబీర్ అధ్యక్షుల వారితో చర్చించండి.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఈ విధముగా సూచించిరి: మీ యువకులు మస్జిద్‌కు వచ్చి నమాజ్ సల్పేలా, క్రమం తప్పకుండా ఎం.టి.ఏ కార్యక్రమాలు చూసేలా, నా జుమా ప్రసంగాలు, ఉపన్యాసములను వినేలా వారికి శిక్షణ ఇవ్వగలరు.

కబాబీర్ బృంధంతో హుజూర్ గారి భేటి 11 గంటల 50 నిమిషముల వరకు కొనసాగింది. భేటి తరువాత బృంధ సభ్యులందరు కుటుంబాల వారిగా హుజూర్ అన్వర్‌తో కలసి ఒక ఫోటో తీయించుకునే భాగ్యమును పొందారు.

చదువుకునే విద్యార్థులందరికి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రేమతో పెన్నులను, చిన్న పిల్లలకు చాక్లెట్స్‌ను పంచిపెట్టారు.

గ్యాంబీయాకు చెందిన వ్యవసాయ మంత్రివర్యులు హుజూర్ గారితో భేటి:

కబాబీర్ బృంధంతో భేటి అయినా తరువాత హుజూర్ అన్వర్ తమ కార్యలయమునకు వెళ్ళారు. అక్కడ ప్రోగ్రాం ప్రకారం గాంబియా నుండి వచ్చిన అక్కడి వ్యవసాయ మంత్రివర్యులు ఉమర్-ఏ-జాల్వీ గారు హుజూర్ అన్వర్‌ను

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చోవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

మర్యాద పూర్వకముగా కలుసుకునే భాగ్యమును పొందారు.

ఈ క్రమంలో హుజూర్ అన్వర్ వారితో గాంబియాకు చెందిన వ్యవసాయ శాఖ తన స్వయం ప్రాతిపత్తిపై కొనసాగుతుందా? అని అడిగి తెలుసుకొనగా, అందుకు మంత్రి వర్యులు ఇంకా స్వయం ప్రాతిపత్తిపై కొనసాగడం లేదని సమాధానం ఇచ్చారు.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పినారు. గాంబియా తన జనాబా ప్రాతిపధికలో, విస్తీర్ణంలో చిన్న దేశం, కావున వ్యవసాయ పరంగా అది స్వయం ప్రాతిపత్తిని కల్గి ఉండవచ్చును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గాంబియా అధ్యక్షుల వారిని ఉద్దేశిస్తూ ఇలా తెల్పిరి: మీరు ప్రణాళిక సిద్ధం చేయండి, పాకిస్తాన్ నుండి వ్యవసాయ విభాగంలో అనుభవం గలవారిని అక్కడికి పంపించ వచ్చును. వ్యవసాయ రంగంలో కూడ అధునాతన యంత్రాలను ఉపయోగించి లాభాలు ఆర్జించవచ్చును.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెల్పిరి: గాంబియాలో మేము మీకు ఆదర్శవంతమైన గ్రామాలను ఏర్పాటు చేసి ఇచ్చెదము. ఒక విధముగా చెప్పదలచినచో గాంబియాలోని ఒక మారుమూల ప్రాంతములో ఈ ప్రణాళిక ఆచరించబడుతుంది. ఆయా ప్రాంతాలలో సూర్యరశ్మి ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ప్రతి ఇంటికి నీటి సౌకర్యం కల్పించడం కోసం పైపు లైన్‌లు వేస్తున్నారు. ఒక పెద్ద నీళ్ల ట్యాంక్‌ను నిర్మించడం జరుగుతుంది. వ్యవసాయ క్షేత్రం, యంత్రాల పరిరక్షణ, అందుకు తగిన శిక్షణ కార్యక్రమాలను నేర్పుటకు ఒక శాఖ పరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుంది. పటిష్టమైన రహదారులు, రహదారులకు ఇరువైపుల వీది దీపాలను కూడ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఒకవేళ మస్జిద్ లేకున్నచో ఆ ఆదర్శగ్రామంలో మస్జిద్‌ను కూడ నిర్మించడం జరుగుతుంది.

ఈ విషయంపై మంత్రి వర్యులు మాట్లాడుతు, నేను మిమ్ములను ఎంతో గౌరవప్రధమైన స్థాయిలో చూస్తున్నాను. జమాఅత్ అహ్మదియ్య వివిధ శాఖలలో గాంబియా దేశ ప్రజలకు ఎన్నో విధాలుగా సేవలందిస్తుంది. మేము వాటికి ప్రాధాన్యత ఇచ్చెదము. ఆపై మీకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము.

మరల జల్సా సాలాన విషయమును చర్చిస్తూ మంత్రి వర్యులు ఇలా మాట్లాడిరి: జల్సా ఏర్పాట్లు, క్రమ శిక్షణ ఎంతో భాగున్నాయి. 30 వేలకు పైగ జనులు ఒకే ప్రాంతములో ఎంతో సురక్షితముగా కూర్చున్నారు. ఎలాంటి తగాదలు, గొడవలు ఎక్కడ కనిపించలేదు. ఇలాంటి ప్రశాంతవంతమైన వాతవరణంతో నేను చాలా ప్రభావితుడిని అయ్యాను. నేను ఇక్కడ చాలా విషయాలను నేర్చుకున్నాను. గాంబియాలో కూడ ఇలాగే జల్సాలను నిర్వహించగలరు. మేము కూడ ఈ విధముగానే నడుచుకుంటాము.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు " ఇన్షా అల్లాహ్ నేను గ్యాంబీయా పర్యటనకు వచ్చెదను" అని తెల్పిరి.

మంత్రివర్యులు హుజూర్ అన్వర్ గారితో భేటి అయిన తరువాత తమ అభిప్రాయమును ఇలా తెల్పిరి: హుజూర్ అన్వర్ గారి జల్సా ప్రారంభపు ప్రసంగము ఎంతో ప్రభావితముగా, విజ్ఞాన భరితముగా ఉన్నది. జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు వాస్తవానికి మానవజాతికి ఆదర్శవంతులు. మంత్రివర్యులు జల్సా ఏర్పాట్లను చూసి కూడ చాలా ప్రభావితుడయ్యెను. మరల ఇలా తెల్పిరి: నేటి కాలంలో చిరునవ్వు చిందిస్తూ ఒకరు మరొకరిని పలుకరించడం అసాధరణమైన విషయం. అతిథులకు ఆతిథ్యం ఇచ్చే విధానం ఎంతో శ్రేయష్కరమైనది. అన్నపానియాలు ఏర్పాట్లు ఎంతో అమోఘం, బసచేయుటకు చేసిన ఏర్పాట్లు, అతిథులను జల్సా ప్రాంగణం వరకు తీసుకువెళ్ళి, తీసుకువచ్చే విధానం అద్భుతం. ఈ జల్సాలో పాల్గొన్న తరువాత రాబోయే జల్సాలో కూడ పాల్గొనాలని, జల్సాలలో పదే పదే పాల్గొనాలనే ఆకాంక్షను పెంచుతున్నది. జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు గాంబియాకు వచ్చి తమ శుభప్రధమైన పాదాలను మా దేశంలో మోపాలనేది నా బలమైన ఆకాంక్ష. నేను మాదేశం వెళ్ళిన తరువాత దేశ ప్రధానికి పూర్తి నివేధికను ఇస్తాను, హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌ను గాంబియాకు ఆహ్వానించాలని కోరుతాను. ఇన్షా అల్లాహ్. హుజూర్ అన్వర్ గారిని రాష్ట్ర ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరుగుతుంది. రాష్ట్రం మొత్తం ప్రోటోకాల్ ప్రకారం హుజూర్ అన్వర్ పర్యటణ చేయుదురు.

మంత్రి వర్యులు హుజూర్ అన్వర్‌తో భేటి అయినా తరువాత ఎంతో హర్షం వ్యక్తం చేశారు. హుజూర్ అన్వర్‌తో కలిసిన తరువాత వారికి మనశ్శాంతి లభించినదని, హుజూర్ అన్వర్ గారి ప్రకాశవంతమైన ముఖమును వీక్షించడం ద్వారా మనస్సులో, మేధస్సులో ఒక అద్భుత అనుభూతి కల్గిందని కూడ వారు తెల్పిరి. మరల వారిట్లు తెల్పిరి: జమాఅత్ అహ్మదియ్య ఇమాం ప్రపంచమంతటికి ఖలీఫా అయినప్పటికి ఎంతో వినయంతో నడుచుకుంటున్నారు. ఇంతటి ప్రేమాభిమానంలు, విధేయత కల్గిన వ్యక్తి ప్రపంచ ప్రజలందరి నాయకులు, అధికారులు అని ఆలోచించినచో నమ్మశక్యం కావడం లేదు.

హుజూర్ అన్వర్ గారితో మంత్రి వర్యుల భేటి 12 గంటల 10 నిమిషముల వరకు కొనసాగింది. భేటి తరువాత మంత్రివర్యులు హుజూర్ అన్వర్ గారితో ఫోటో తీసుకునే భాగ్యమును కూడ పొందారు.

హేటి బృంధంతో హుజూర్ అన్వర్ భేటి:

గ్యాంబీయా దేశ మంత్రివర్యుల భేటి తరువాత 12 గంటల 15 నిమిషాలకు హేటి నుండి వచ్చిన అతిథుల బృంధంతో హుజూర్ అన్వర్ భేటి అయినారు.

హేటి నుండి వచ్చిన అతిథులలో గౌ॥ జోసెఫ్ ఫీరే రిచార్డ్ డుప్లాన్ గారు హేటి దేశ అధ్యక్షుల వారి ప్రతినిధ్యం వహిస్తూ జల్సాలో పాల్గొన్నారు. వారితో పాటు మరొక అతిథులు గౌ॥ ఈవెన్స్ సౌప్రాంట్ గారు, హేటి దేశ ధార్మిక వ్యవస్థ అధ్యక్షుల వారు కూడ జల్సాలో పాల్గొన్నారు.

ఇరువురు అతిథులు జల్సా సాలాన ఏర్పాట్లను వీక్షించి ఈ ఏర్పాట్లు నమ్మశక్యం కాకుండా ఉన్నాయని తమ ఆశ్చర్యమును వ్యక్తపర్చారు. సేవకులందరిలో వినయ విధేయతలే కనిపించాయి. ఎంతో ఉత్తమమైన క్రమశిక్షణను కల్గి ఉన్నారు. నలువైపుల సోదరభావం పెంపొందినది. ఒకే చోట ఇంత మంది జనులు ఏకమైనా కూడ ఎలాంటి అపశ్రుతులు చోటు చేసుకోలేదు. ఎలాంటి పరస్పర వాగ్వివాదములు జరుగలేదు. ప్రజలు భోజన సమయాలలో కూడ ఎలాంటి త్రోపులాటలు చేసుకోవడం కనిపించలేదు. వారిలో ఒకరు మరొకరికి తమపై ప్రాధాన్యత నిచ్చుకొనుచుంటిరి. మా ఈ ప్రయాణం అహ్మదియ్యత్ యొక్క వాస్తవిక ముఖమును మాకు చూపించినది. నేను జమాఅత్ అహ్మదియ్యను ఎంతో ప్రశంసిస్తున్నాను. ఈ ఒక్క జమాఅత్ ఇతర ధర్మాల వారితో కలసి పని చేయగలదని నేను నిస్సందేహముగా తెల్పుచున్నాను.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఇలా తెల్పిరి: మీరు జల్సాలో పాల్గోన్నందుకు మీకు కృతజ్ఞతలు. అందుకు అతిథులు హుజూర్ అన్వర్‌తో " మీరు మమ్ము జల్సాకు ఆహ్వానించినందుకు, మాకు అతిథి మర్యాధలు చేసి మమ్ము గౌరవించినందుకు మీకు ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము" అని సమాధానం ఇచ్చిరి.

హుజూర్ అన్వర్ గారు ఇలా తెల్పిరి: హేటిలో జమాఅత్ అహ్మదియ్య ఇంకా రిజిష్టర్డ్ కాలేదు. ప్రస్థుతం మీ ప్రభుత్వం ఈ విషయంను పరిశీలిస్తుంది. జల్సాలో 30 వేలకు పైగా ప్రజలు పాల్గొనడంను మీరు మీ కన్నులతో స్వయముగా వీక్షించారు. ప్రతి ఒక్కరు ఇతరులను చిరునవ్వుతో పలుకరించు కొనుచున్నారు. పరస్పరం ప్రేమానురాగాలతో కలసిమేలసి ఉన్న వాతవరణంను చూశారు. ఎలాంటి అల్లరులు, అలజడులు లేవు. ఒక ఐఖ్యతభావంను మీరు చూశారు. ప్రేమానురాగాలు,

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్
SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA

ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

సోదరభావం, ఐఖ్యమత్యం, శాంతి సామరస్యతలు ఇవే ఇస్లాం యొక్క స్వచ్ఛమైన, వాస్తవమైన బోధనలు.

**హెంగ్రి బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ గారి సమావేశం:**

ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు తమ కార్యలయమునకు తిరిగి వచ్చిరి. నిర్ణయిత కార్యక్రమము ప్రకారము హెంగ్రి దేశ బృంధ సభ్యులు అచట హుజూర్‌గారితో సమావేశమైనారు. హెంగ్రి నుండి ఇద్దరు అతిథులతో కూడిన బృంధం జల్సాలో పాల్గొనుటకు వచ్చింది. వారిలో ఒకరు ప్రొటెస్టెంట్ చర్చ్ యొక్క ఫాదర్ గాబర్ తామస్ గారు. రెండవ అతిథి గౌ॥ హెల్గా సోమోజి వీరు రెడ్ క్రాస్ సొసైటి డైరెక్టర్ గారి ప్రాతినిధ్యం వహిస్తూ జల్సాలో పాల్గొనిరి.

వారివురి హుజూర్ అన్వర్ గారితో జల్సాను గూర్చి ఎంతో విశ్లేషణాత్మకముగా సంభాషించిరి, అంతేగాకా జల్సా కార్యక్రమాలతో అమితముగా ఆనదించినట్లు కూడ వారు తెలిపారు.

అందుకు హుజూర్ అన్వర్ గారు ఈ ఏర్పాట్లన్ని తాత్కాలికముగా చేసినవి. ఒక మైదానంలో ఒక గ్రామము నివసింప జేయబడినది. జల్సా ముగిసిన కొన్ని రోజుల తరువాత వెళ్ళినట్లైతే అక్కడ కేవలం మైదానమే కనిపించును. మీరు జర్మనీ జల్సాలో పాల్గొన్నట్లైతే అక్కడ ఒక పెద్ద విశాలమైన భవనంలో పూర్తి ఏర్పాట్లు వుంటాయి. ఇక్కడ మాత్రం పూర్తిగా తాత్కాలిక ఏర్పాట్లే చేయబడుతాయి.

ప్రొటెస్టెంట్ చర్చ్ యొక్క ఫాదర్ గాబర్ తామస్ గారు తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తూ ఇలా అన్నారు.నేను క్రైస్తవున్ని మీరు ముస్లింలు , కాని మీతో కలిసినప్పుడు నాకు విశ్వాసశక్తి లభిస్తుంది.అలాగే నా ఆరోగ్యం కూడా చాలా బాగుంటుంది.ఇక్కడి వాతవరణ మార్పు ప్రభావం జమాత్ యొక్క ఏ వ్యక్తి పై కూడ పడలేదు. అంతేగాక ప్రతి వ్యక్తి మొదటి కంటే రెట్టింపు ఆనందంతో మరియు నూతనోత్సాహంతో, చిరునవ్వు ముఖముతో కలుస్తుండేవారు.ఇది నాకు ఒక విచిత్ర అనుభూతి. జల్సా వాతావరణం చాలా ఆధ్యాత్మికత భావము కల్గి యుండెను. జల్సా నిర్వాహకులలో,సేవకులలో ఏ ఆధ్యాత్మిక శక్తి దాగి వున్నదో గాని వారు ఎల్లప్పుడూ కష్టాన్ని సంతోషంగా స్వీకరిస్తూ, ఆనందదాయకంగా వారు తమ విధులను సరియైన విధముగా నిర్వహించుటకు సిద్ధం చేసేది.ప్రపంచంలో జమాతే అహ్మదియ్య దగ్గర తప్ప ఆధ్యాత్మిక శక్తి మరెక్కడ లభించదు. వారు మరిట్లనిరి, హుజూర్ అయ్యదహుల్లాహు తాలా గారిని కలవడానికి ప్రపంచ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో అతిథులు వచ్చినప్పటికి ప్రతమ ఖలీఫా గారు నన్ను గుర్తుపట్టారు. నేను ప్రియతము ఖలీఫా గారి గొప్పతనాన్ని అంచనా వేయలేను. ఖలీఫా గారిని కలిసిన తరువాత ప్రేమ, ఆప్యాయతలను పొందడమేగాక ఆధ్యాత్మిక శక్తిని పొందుతాము. హుజూర్ (అ) గారితో సమావేశ సంధర్భం నమ్మలేని అనుభవము.హుజూర్ (అ) గారి ప్రసంగాలు వర్తమాన కాల పరిస్థితులకు పరిష్కార మార్గాలు.

గౌరవ హెల్గా సోమోజి గారు తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తూ ఇలా అన్నారు. నేను మొదటిసారిగా జమాత్ సభలో పాల్గొన్నాను, పురుషుల విభాగము వైపు వెళ్తూ వేల మంది పురుషుల్లో ఏమవుతుందో అని ఆందోళన చెందాను. కాని కొన్ని క్షణాల్లో నా ఏకాంతం దూరమైంది, నన్ను తోయడం దూరపుమాట ఏ ఒక్కడి చేయి కూడ నాకు తగలలేదు.నన్ను చాలా గౌరవంగా ఆహ్వానించారు.

భోజనం చేసే విభాగంలో ప్రపంచ పలుదేశాల నుండి వచ్చిన వివిధ రంగు,రూపు రేఖలు, పలుజాతులకు చెందిన అతిథులను ఒకే ప్రదేశంలో చూసి చాలా ఆశ్చర్యం కల్గింది. ప్రతి ఒక్కరు పాత పరిచయస్తులవలే కలిసి తిరుగుచున్నారు.వాస్తవానికి వారు వివిధ జాతుల, దేశాల నుండి వచ్చినవారు. ఇలాంటి దృశ్యాన్ని నేను ఎన్నుడూ చూడలేదు, వినలేదు. ఈ వింత అనుభూతిని నేను మాటల్లో చెప్పలేను.

ఏదైనా కార్యక్రమం నిర్వహించుట ఎంత కష్టతరమో రెడ్‌క్రాస్ సేవకురాలిగా నాకు తెలుసు.స్వచ్ఛంద సేవకులు లభించరు.కాని ఇక్కడ వృద్ధులు, పిల్లలు, యువకులు ఆనందంగా సేవలందిస్తున్నారు. వారికి ఒక ఆధ్యాత్మిక తృప్తి లభిస్తుంది.ప్రపంచంలో ఇలాంటి దృశ్యం మరెక్కడ కనిపించదు.

హంగరే దేశ ఒక సమూహం హుజూర్ (అ) గారితో 2.20ని॥ల వరకు సమావేశం కొనసాగింది. ఆ తర్వాత వారందరు కలిసి హుజూర్ (అ) గారితో సమూహ చిత్రాన్ని తీసుకున్నారు.

**దక్షిణ కొరియా సమూహంతో హుజూర్ (అ) గారి సమావేశం**

ఆ తరువాత దక్షిణ కొరియా నుండి వచ్చిన అతిథి యోంజిన్‌షిన హుజూర్ (అ) గారితో సమావేశ అవకాశ భాగ్యాన్ని పొందారు. ఇతడు వృత్తిరీత్య ఉపాధ్యాయుడు.ఇస్లాం గూర్చి అధ్యయనం చేస్తున్నారు. జల్సా కార్యక్రమాలు మరియు హుజూర్ (అ) గారి ఉపన్యాసాల ద్వారా నేను చాలా నేర్చుకున్నారు. ఇస్లాం గూర్చి నాకు తెలిసింది. నా జ్ఞానం అభివృద్ధి చెందింది. ఇస్లాం ఒక శాంతియుత ధర్మమని తెలిసింది. ఇస్లాంనకు ఉగ్రవాదంతో ఏ సంబంధము లేదు. జల్సా ఏర్పాట్లన్ని చాలా బాగున్నాయి. వర్షం పడినప్పటికీ సేవలందించేవారు చాలా చక్కగా పనులన్ని నిర్వహించారు. ఈ సమావేశం 2.25 ని॥ల వరకు కొనసాగింది. తరువాత హుజూర్ (అ) తో పోటో తీసుకునే భాగ్యాన్ని పొందారు.

**వ్యక్తిగత కుటుంబ సమావేశాలు**

ఈ రోజు నిర్ణయించబడిన కార్యక్రమం ప్రకారముగా సా. 5.15 ని॥లకు వివిధ దేశాల నుండి వచ్చిన జమాత్ సభ్యులతో మరియు కుటుంబాలతో హుజూర్ (అ) గారి సమావేశాలు మొదలైనాయి. నేడు 37 కుటుంబాల 185వ మంది సభ్యులు కాకుండ 31 మంది సభ్యులు వ్యక్తిగత సమావేశాలకు హుజూర్ (అ) గారితో అవకాశం లభించింది. ఇలా మొత్తం 216 మంది సభ్యులు సమావేశ అవకాశాన్ని పొందారు.

హుజూర్ (అ) గారితో సమావేశ అవకాశాన్ని పొందిన కుటుంబాలు ఈ 24 దేశాల నుండి రావడం జరిగింది. పాకిస్తాన్, అమెరికా, బర్‌కీనాఫాసు, నైజీరియా, ఆస్ట్రేలియా, గేంబియా, కెనడా, హెండ్‌వారస్, హేటీ, సౌదీ అరబ్, స్విజర్‌లాండ్ బెల్‌జియం, ఇండోనేషియా, గానా, బెహరేన్, నార్వే, దుబయ్, ఫిజ్జీ, యుగండా, అబూజేహబే, యుకే, ఇండియా, షార్జా, కలిసిన ప్రతి వ్యక్తి తమ ప్రియతమ నాయకునితో పోటో తీసుకొను భాగ్యాన్ని పొందారు. విధ్యార్థి, విధ్యార్థులకు హుజూర్ (అ) పెన్నులు బహుకరించారు. చిన్న పిల్లలందరికి చాక్లెట్లను ప్రసాదించారు.

ఈ సమావేశ కార్యక్రమం సాయంత్రం 8.45 ని॥ల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ (అ) మసీదు ఫజల్‌లో ప్రవేశించి మగ్రిబ్ మరియు ఇషా నమాజ్‌లు చదివించారు. నమాజ్ తరువాత ప్రియతమ హుజూర్ (అ ) తమ నివాసంలోకి ప్రవేశించారు.

**1 అగస్టు 2017 మంగళవారం రోజున**

నేడు బంగ్లాదేశ్, ఇండోనేషియా, న్యూజిలాండ్, బర్‌కీనాఫాసు, గోయిటా మాలా,మాస్కో, సీరలోన్,మడ్‌గాస్కర్ లాయిబేరియా, కెమ్‌రోన్, హెన్‌డ్రాస్, మరియు గ్యానా నుండి వచ్చిన ప్రతినిధులు హుజూర్ (అ) గారితో సమావేశ అవకాశాన్ని పొందాయి.

**బంగ్లాదేశం నుండి వచ్చిన ప్రతినిధులతో సమావేశం**

సమావేశ కార్యక్రమం 10.30ని॥లకు ప్రారంభమైంది. మొదులు బంగ్లాదేశం నుండి వచ్చిన ప్రతినిధులు హుజూర్ (అ) గారితో సమావేశ అవకాశాన్ని పొందిరి.బంగ్లాదేశం నుండి వచ్చిన ప్రతినిధులల్లో ఆ దేశ అధ్యక్షులు, మరియు ఆ దేశ యువజన సంఘ అధ్యక్షులు, ఆ దేశ విద్యా కార్యదర్శి వున్నారు.

బంగ్లాదేశం ప్రతినిధులు హుజూర్ (అ) సేవలో జామియా అహ్మదియ్య యొక్క నూతన రూపాన్ని సమర్పించి కొన్ని సూచనలు పొందారు. జామియా అహ్మదియ్య బంగ్లాదేశం నూతన బంగ్లా అహ్మద్‌నగర్ ఉత్తర బెంగాల్ లో నిర్మిస్తున్నారు. అన్ని విధాల అందంగా నిర్మించాలని హుజూర్ (అ) సూచించారు. ఆ

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

తరువాత బంగ్లాదేశ అధ్యక్షులు జమాత్ కార్యకలాపాల గూర్చి హుజూర్ (అ) గారితో సలహాలు, సూచనలు పొందారు. యువకులు చురుకుగా వ్యవహరించుటు చర్యలు చేపట్టాలని, యువకులు అన్ని కార్యక్రమాలలో పాల్గొనుటకు ప్రోత్సహించాలని యువజన అధ్యక్షునికి హుజూర్ (అ) సూచించారు.బంగ్లాదేశ ప్రతినిధుల సమావేశం హుజూర్(అ) గారితో 10.45ని వరకు కొనసాగింది.ఆ తరువాత బంగ్లాదేశ ప్రతినిధలందరు హుజూర్ (అ) పోటో తీయించుకున్నారు.

ఇండోనేషియా ప్రతినిధులతో హుజూర్ (అ) గారి సమావేశము

హుజూర్ (అ) మహ్మూద్ హాల్ లో ప్రవేశించి ఇండోనేషియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సం॥ ఇండోనేషియా నుండి 102 మంది సంఘ సభ్యులు స్త్రీ, పురుషులు జల్సాలో పాల్గొన్నారు.

హుజూర్ (అ) గారు వార్షిక మహాసభల గూర్చి ప్రశ్నించారు.ఇక్కడ వార్షిక మహాసభలలో పాల్గొన్న తర్వాత ఎలా అనిపించింది అన్నారు.దీనికి సమాధానంగా వారు ఇది మేము పాల్గొనే మొదటి సమావేశం.మా విశ్వాసం, ఆధ్యాత్మికత మరింత వృద్ధి చెందాయి.జల్సా కార్యక్రమాలన్ని మా పై మంచి ప్రభావాన్ని చూపాయి.ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఉన్నప్పటికీ అన్ని కార్యక్రమాలు నిశ్శబ్దంగా జరిగాయి. ఈ జల్సా మాకు ఒక మరుపురాని దృశ్యం అని వారన్నారు. హుజూర్ (అ) ఇండోనేషియా నుండి వచ్చిన ప్రతినిధుల నుద్దేశించి ఇలా ఉపదేశించారు.జల్సా జరుగు రోజుల్లో మీరు గుడారాలలోల్ల వున్నారు. ఇది మీ గొప్ప త్యాగమని కొనియాడారు. ఇప్పుడు మీరు బైతుల్ ఫుతూహ్ లో వున్నారు. ఈ మాట విని మాకు పూర్తి సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది,మేము చాలా సంతోషంగా వున్నామని వారు అన్నారు.

ఇండోనేషియాకు చెందిన ఒక ఐ.టి ఇంజనీర్ సౌదీ అరబ్ నుండి వచ్చారు. వారు అక్కడి సంఘ సభ్యుల సలాం చేరవేర్చారు. మీరు కుటుంబ సమేతముగా జల్సాకు రావడం జరిగింది మాషాల్లాహ్ అని హుజూర్ (అ) ప్రశంసించారు.

ప్రతినిధులందరు ఒకరి తరువాత మరొకరు తమ పరిచయానిచ్చారు. తరువాత తమ గూర్చి తమ పిల్లల గూర్చి దువా కొరకు హుజూర్ (అ) గారితో విన్నవించారు.ప్రతినిధులందరికి పెన్నులు, పిల్లలకు చాక్లెట్స్ ప్రసాధించారు. తరువాత వారందరు కుటుంబాలతో పోటోలు దిగినారు.

ఇండోనేషియా ప్రతినిధులతో ఈ సమావేశం 11.25 ని॥ల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ (అ) తమ కార్యాలయానికి వెళ్లారు.

**న్యూజీలాండ్ ప్రతినిధులతో హుజూర్ (అ) గారి సమావేశము**

న్యూజీలాండ్ నుండి అక్కడి మావొరి తెగకు చెందిన నూతన అహ్మదీ మెతో అబూబకర్ మరియు వారి సతీమని హుజూర్ (అ) గారితో సమావేశ భాగ్యాన్ని పొందారు.తమరు మావొరి తెగకు చెందిన మొదటి అహ్మదీ. అక్టోబర్ 2013లో హుజూర్ న్యూజీలాండ్ ప్రయాణంలో వున్నపుడు మావొరి తెగకు చెందిన రాజు హుజూర్ (అ) గారిని తన కేంద్రంమరాయి కు స్వాగతించారు. హుజూర్ (అ) గారి గౌరవార్థం స్వాగత సమావేశం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ మావొరి సంతానం న్యూజీలాండ్ యొక్క అతి పురాతన సంతతి.వీరు 13వ శతాబ్దంలో హొసియేనియాయొక్క తూర్పు దేశం పోలినేసియా నుండి తరలివచ్చి న్యూజిలాండ్ లో స్థిరపడ్డారు. అల్లాహ్ దయ వలన ఈ తెగలో కూడ అహ్మదియ్యత్ స్థాపన జరిగింది.జల్సాలో పాల్గొన్న వీరివురు భార్యభర్తలు అహ్మదీయులు. జల్సాతో చాలా ఉత్సాహాన్ని పొందారని, జమాత్ క్రమపద్ధతితో మేము చాలా ప్రభావితం చెందామని వారు చెప్పారు. మీరు మిమ్ముల్ని జమాత్ ప్రచారకులుగా భావించి మీ సంతతి వారికి జమాత్ సందేశాన్ని ఇవ్వమని హుజూర్ (అ) వారికి హితబోధ చేసినారు. వీరివురు భార్యభర్తలు వారికి సంతాన ప్రాప్తి కలుగాలని హుజూర్ (అ) తో దువాకు విన్నవించారు.

నూతన అహ్మదీ మాతిహ్ అబూబకర్ గారి సతీమణి తన అభిప్రాయాలను ఇలా వ్యక్తపరిచారు. జల్సాలో పాల్గొని హుజూర్ (అ) గారి ప్రసంగాలు విన్న తురువాత జిహాద్ అనగా త్యాగం, కరుణ, దయ, ప్రేమ అని తెలిసిందన్నారు.జమాతే అహ్మదియ్య ఈ జిహాద్ ను ఎల్లప్పుడూ కొనసాగిస్తుండాలని నేను దువా చేస్తున్నాను. ఈ జల్సా వలన ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన వివిధ జాతుల ప్రతినిధులతో కలువడానికి అవకాశం లభించిందన్నారు. మన ఈ సత్సంబంధాలను ఇంకా అభివృద్ధి చెందాలని మేము కోరుకుంటున్నాము. ఆలమీ బైత్ (ప్రపంచ ప్రతిజ్ఞ) చాలా ప్రభావితం చేయు దృశ్యం.సభ్యులందరు ముక్తకంఠంతో బైత్ ప్రతిజ్ఞ చేయుచుండిరి.హుజూర్ (అ) శుభములు పొందుచుండిరి.ఈ సమావేశం 11.35ని॥ల వరకు కొనసాగింది. వీరివురు భార్యభర్తలు హుజూర్ (అ) తో పోటో దిగు భాగ్యాన్ని పొందారు.

**బర్కీనాఫాసు ప్రతినిధులతో హుజూర్ (అ) గారి సమావేశం**

తరువాత బర్కీనాఫాసు నుండి వచ్చిన ప్రతినిధులు హుజూర్ (అ) గారితో సమావేశమయ్యారు.బర్కీనాఫాసు నుండి ముగ్గురు వ్యక్తుల బృంధం రావడం జరిగింది. ఇందులో ఒక అతిథి () మానవ హక్కుల సంరక్షణ అధ్యక్షులు వుండెను.వారు ఇలా అన్నారు బర్కీనాఫాసులో గల ప్రాంతాల, కులాల మధ్య ఎలాంటి సమస్యలు తలెత్తరాదని మేము ప్రయత్నింస్తుంటాము. ఇలాంటి సమస్యలు తలెత్తనట్లైతే మీరు విజయాన్ని పొందుతారు, మరియు మీ దేశం అభివృద్ధి చెందుతుందని హుజూర్ (అ) ఉపదేశించారు.నేను హుజూర్ (అ) గారి ప్రసంగం విన్నాను.ఈ ప్రసంగం ఇప్పుడు చాలా అవసరం. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తముగా అశాంతి, వ్యతిరేకతభావం నెలకొని వుంది. ఒకరిపై మరొకరు దాడికి దిగుతున్నారు.వీటన్నింటికి పరిష్కారం హుజూర్ (అ) గారి ప్రసంగంలో గలదు.

హుజూర్ (అ) ఇలా ఉపదేశించారు, మనం ప్రపంచానికి శాంతి సందేశం ఇవ్వాలి.శాంతి స్థాపన కొరకు ప్రయత్నించాలి.ఉగ్రవాదాన్ని, క్రూరత్వాన్ని వ్యతిరేకించాలి.ముఖ్యంగా మానవత్వాన్ని, మానవత్వ విలువలను స్థాపించాలి.ఈ పిలుపునిచ్చునంత వరకు వజయము మనదేనని ఆశించాలి.

హుజూర్ (అ) అతిథులనుద్దేశించి ఇలా అన్నారు.మీరు జల్సాలో మీరు ఏమి చూశారు?మంచి ఆధ్యాత్మిక వాతావరణం, మొత్తం ప్రపంచం నుండి ఇక్కడికి అతిథులు వచ్చారు. సోదరాభావం వుట్టిపడుతుండెను.పరస్పరం అన్నదమ్ముల వలే ఒకరినొకరు సంతోషంగా కలుస్తుండేవారు.దీనితో నేను చాలా ప్రభావితం చెందానని వారన్నారు.మీరు తిరిగి వెళ్ళిన తరువాత జమాత్ ఎలా పనిచేస్తుంది, మానవత్వ విలువలను ఎలా రక్షిస్తుంది, వాటిని అమలు పరుచుటకు నిరంతరం ఎలా కృషి చేస్తుంది అక్కడి ప్రజలకు చెప్పండని హుజూర్ (అ) వారికి హితబోధ చేశారు.

గౌ॥ జుకూ మూరే సాహిబ్ తన అభిప్రాయాన్ని ఇలా వ్యక్తపరిచారు. మీరు నన్ను జల్సాకు ఆహ్వానించినపుడే నాకు ఆశ్చర్యం కల్గింది.నేను మీ జమాత్ సభ్యున్ని కాదు మరియు ముస్లింను కాదు అయినా నన్ను ముస్లిం ఇస్తిమాలో పాల్గొనుటకు ఆహ్వానించారు.ఈ జల్సాలో పాల్గొన్న తరువాత చూసాను జమాత్ రంగు, రూపు, జాతి ఎలాంటి వ్యత్యాసం లేకుండా తన ప్రేమను అందరికి సమానంగా పంచుతుంది.ప్రతి ఒక్కరితో ప్రేమతో వ్యవహరిస్తుంది. అందరిని సమాన దృష్టితో గౌరవిస్తుంది.నేను చాలాసార్లు ధార్మిక నాయకులు ప్రసంగాలు విన్నాను.వారు తమ ధర్మమే సత్యమని భావిస్తారు,ఇతరుల భావాలతో ఆడుకుంటారు. కాని జమాతే అహ్మదియ్య నాయకుల ప్రసంగాలు నేను చాలా శ్రద్ధగా విన్నాను, వారి ప్రసంగాల సారాంశము ప్రపంచములో శాంతిస్థాపన. ప్రపంచవాసులు జమాతే అహ్మదియ్య నాయకుని ప్రసంగాలు శ్రద్ధగా విని ఆచరించినట్లైతే ప్రపంచములో శాంతి స్థాపన జరుగును. ఒకవేళ ప్రపంచ ధార్మిక నాయకులందరు జమాతే అహ్మదియ్య నాయకుని వలే సందేశానిస్తే మనం ఉగ్రవాదాన్ని, అన్యాయాన్ని ఎదిరించగలము. బూకీనాఫాసు ప్రతినిధులతో ఈ సమావేశం 11.50ని॥ల వరకు కొనసాగింది. తరువాత వారు హుజూర్ (అ) గారితో పోటో దిగినారు.

కోయిటామాలా మరియు కొస్టారీకా ప్రతినిధులతో హుజూర్(అ) సమావేశం

ఆ తరువాత కోయిటామాలా, కొస్టారీకా ఇద్దరు పార్లమెంటు సభ్యులు మరియు వారితో వచ్చిన విలేకర్లు మరియు కార్యదర్శులు హుజూర్(అ) గారితో సమావేశమయ్యారు.

కోయిటామాలా నుండి అక్కడి జాతీయ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి ఇలియాన కల్లాస్ () ఈ సారి జల్సాలో పాల్గొన్నారు.ఈవిడగారికి కోయిటామాలా జమాత్ తో మంచి సంబంధాలున్నాయి.కోయిటామాలాలో హ్యూమినిటి ఫస్ట్ లో భాగంగా ఒక నాసిర్ వైద్యశాల నిర్మించబడుతుంది. వీరి ద్వారా ఆ దేశ ఉపాధ్యక్షులు కూడా వైద్యశాలను దర్శించారు. ఆ సంధర్బంలో మన వైద్యశాల గూర్చి వార్తలు ప్రచురితమయ్యాయి.

శ్రీమతి లిగియా ఇలీమా ఫల్లెస్ కొస్టారికా పార్లమెంటు సభ్యురాలు కూడ మన జల్సాలో పాల్గొన్నారు.వారి సలహాదారుడు శ్రీ డొగ్లెస్ మోంటెరా కూడా వారి వెంట వచ్చారు. అంతేగాకుండా కోస్టారికా నుండి ఒక ప్రోఫెసర్ సర్గియె మోయా కూడా జల్సాలో పాల్గొన్నారు. తమరు ఎన్నో గ్రంధాలు రచించారు, ప్రస్తుతం లాతీని అమెరికాలో ఇస్లాం శీర్షికన ఒక గ్రంథము రచిస్తున్నారు.అంతేగాకుండా

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA తెలుగు వార పత్రిక
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 28 JUL 2022 Issue No. 30.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

కోయిటామాలా ప్రముఖ పత్రికా ప్రేన్సా లిబ్రే విలేఖరి ఓస్కార్ ఫెలిపె కూడ ఈ ప్రతినిధుల బృంధంలో యుండెను.

కోయిటామాలా జాతీయ పార్లమెంటు సభ్యురాలు ఇలియానా కల్లెస్ ఇలా అన్నారు,హుజూర్ (అ) గారు కోయిటామాలాలో హెూమినిటి ఫస్ట ఆధ్వర్యంలో ఒక వైద్యశాల నిర్మిస్తున్నారు. ఇందుకు నేను వారికి ధన్యవాదములు తెలుపుచున్నాను. ఈ జల్సాలో పాల్గొని ఇస్లాం అనుభవపూర్వకమైన దృశ్యాలు చూసిన తరువాత ఇస్లాం గూర్చి మా మనస్సులో గల చెడు అభిప్రాయాలు దూరమయ్యాయి. హుజూర్ (అ) ఇలా సెలవిచ్చారు, ముప్పై వేల మంది, ఎక్కడ ఎలాంటి అల్లరి లేదు. అలువైపుల ప్రేమపూర్వక వాతవరణం.ఇంత గొప్ప కార్యక్రమం ఎలాంటి అల్లర్లు లేకుండా మరెక్కడ జరిగివుండదని నేను అనుకుంటున్నాను. ఇస్లాంలో స్త్రీల స్థానం గూర్చి నేను విన్నదానికి ఇక్కడ విరుద్ధ బోధనలు విన్నానని అతిథుడన్నాడు.నేను స్త్రీల విభాగము వైపు వెళ్లి నన్ను నేను సురక్షితముగా భావించాను. ఇస్లాంలో స్త్రీలకు గల స్థానం మరె ధర్మంలో లేదని నాకు నేడు అర్థమైనది. స్త్రీల విభాగానికి వచ్చినపుడు నాకు చాలా సంతోషం కల్గింది.స్త్రీల విభాగంలో మేము సురక్షితముగా వున్నామని భావించాను.దానికి సమాధానముగా హుజూర్ (అ) స్త్రీలు ప్రతి మైదానంలో ముందడుగు వేయాలి, తన కార్యాలన్ని తాను స్వయముగా నిర్వహించుకోవాలని ఉపదేశించారు. ఆవిడా ఇలా చెప్పారు, యు.కే జల్సా లో పాల్గొనుట నాకు మరిచిపోలేని అనుభూతినిచ్చింది.ఇస్లాం, మరియు జమాతే అహ్మదియ్య గూర్చి నా ఆలోచనల్లో గొప్ప మార్పు వచ్చింది. ప్రసారసాధనాలు ఇస్లాం గూర్చి చెడు రూపాన్ని చిత్రీకరించాయి. ఇస్లాం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుందని తప్పుడు ప్రచారం చేశాయి, కాని మనకు ఈ జల్సాలో ఇస్లాం శాంతియుత బోధనల అనుభవపూర్వకమైన దృశ్యాలు చూశాము.జమాతే అహ్మదియ్య నినాదము " ప్రేమ అందరితో ద్వేషము ఎవరితో లేదు" అను మార్గమే నేడు ప్రపంచశాంతి, సోదరాభావం, న్యాయం స్థాపించగలదు. కొన్ని వేలమంది స్వచ్ఛంద సేవకులు సంతోషంగా సేవలందిస్తున్నారు. వారి ఈ సేవలన్ని " " అనే దానికి నిదర్శనం.

---

**(1వ పేజి తరువాత** )వారు (అ) ఇలా తెలిపారు: ప్రాపంచిక వ్యవహారంలో మానవుని ప్రయత్నం ఒక దుఆను పోలినది. దాని ఫలితముగా మానవుని మేథస్సులో ఆలోచనలు వస్తుంటాయి. అవి కూడ లోగడ దైవవాణియే. మొత్తానికి తేనటీగ ఉదాహరణతో తెల్పువిషయమేమనగా, దైవవాణి లేకుండా సఫలీకృత జీవితం అసాధ్యం. చివరికి జంతువులు కూడ దైవవాణి అవసరాన్ని కల్గియుంటాయి. వాటిపై కూడ ఒక రకమైన దైవవాణి అవతరిస్తుంది. అందుకు ప్రత్యేకమైన ఉదాహరణ తేనటీగను చెప్పుకోవచ్చును. కావున భూమిపై ఉన్న అన్ని వర్గాల కొరకు అల్లాహ్ దైవవాణిని అవతరింపజేశాడు. నిజానికి చూసినచో వాటి జీవితం చాలా చిన్నది, వాటి తెలివి తేటలు పరిమితమైనవిగా ఉంటాయి. కాని మానవ జీవితపు ప్రభావం పరలోక జీవితంపై కూడ పడుతుంది. అలాంటి జీవిన వ్యవస్థ దైవవాణి రహితముగా ఎలా కొనసాగుతుంది?.

పవిత్ర ఖుర్ఆన్‌ను గూర్చి కూడ అనేక చోట్ల తేనటీగను గూర్చి పదాలే ఈ సూక్తిలో ఉచ్చరించబడ్డాయి. తద్వారా ఈ గ్రంథం కూడ తనలో దైవవాణి ద్వారా జన్మించు స్వాభివికతనే తనలో కల్గియున్నది అని తెలుపడం జరిగింది. అనగా స్వస్థతను చేకూర్చు ప్రభావంను. కావున బనీ ఇస్రాయీల్ అధ్యాయంలోని 9వ విభాగములో ఈ విధముగా గలదు. **వ నునజ్జిలు మినల్ ఖుర్ఆని మా హువ షిఫాఉన్ వ్వ రహ్మతున్ ల్లిల్ మోమినీన్** అదే విధముగా యూనూస్ అధ్యాయంలోని 6 విభాగములో ఈ విధముగా గలదు: **యా అయ్యు హన్నాసు ఖద్ జాఅత్ కుం మ్మౌఇజతున్ మ్మిన్ రబ్బికుం వ షిఫాఉన్ ల్లిమా ఫి స్సుదూరి** అదేవిధముగా హామ్ సజ్దాదహ్ అధ్యాయంలోని 5వ విభాగములో ఈ విధముగా గలదు: **ఖుల్ హువ లిల్లజీన ఆమనూ హుదన్ వ్వ షిఫాఉన్.** (తఫ్సీర్ సంపుటి 4, పుట 195)

(దుఆలు, వాటి అనువాదంలు)

**1, బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం. అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మానిర్రహీం. మాలికి యౌమిద్దీన్. ఇయ్యాక నాబుదు, వ ఇయ్యాక నస్తయీన్. ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ, సిరాతల్లజీన అన్అమ్‌త అలైహిం, ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాలీన్. (ఆమీన్ )**

**అనువాదము:** అపార దయామయుడు అడుగనిదే ఇచ్చువాడు పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర, ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనలు. అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి. అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత. మేము నిన్నే ఆరాధింతుము. మేము నీ సహాయమునే అర్థింతుము. మమ్ము సత్పధమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారు ప్రవర్తించు మార్గమునందును, నీనిరాకరణమునకు గురి కాని వారి మార్గమునందును, సత్పధమును వదలనివారి మార్గము నందును మమ్ము నడిపింపుము.

**2, రబ్బనా అఫ్‌రిఘ్ అలైనా సబ్‌రన్ వ సబ్బిత్ అక్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (అల్ బఖరహ్ 251)**

అనువాదము: ఓ మా ప్రభువా! మాపై సర్వక్షమాశక్తిని వర్షింపుము. (యుద్ధ రంగమున) మదమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**3, రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్‌హదైతనా వ హబ్‌లనా మిల్లదున్‌కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

**4, అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహిం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుబువుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము

**5, అస్తఘ్ ఫిరుల్లాహ రబ్బీ మిన్‌కుల్లి జన్‌బిన్ వ అతూబు ఇలైహి.**

అనువాదము: నా పాపముల క్షమాపణ కొరకు అల్లాహ్‌ను యాచింతును. అతడు నా ప్రభువు! అతని వైపే నేను మోకరిల్లుతును.

**6, సుబ్‌హానల్లాహి వబిహందిహీ, సుబహానల్లాహిల్ అజీమ్. అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వ ఆలె ముహమ్మద్.**

అనువాదము: అల్లాహ్ తాలా తన ప్రశంసలతో పవిత్రుడు. పవిత్రుడు మరియు చాలా గొప్పవాడు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు అతని సంతానముపై తమ అనుగ్రహమును అవతరింప జేయుము.

**7, అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

సమాప్తం

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz